మహా సిటీ
నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's
జనవరి, 2025 సంపుటి 14 , సంచిక 8
www.namastenri.net
North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

ASBL LANDMARK
The Great Upgrade

ASBL LANDMARK
The Great Upgrade

ASBL
LANDMARK
The Great Upgrade

Kukatpally, Y Junction




~~8.5% Interest on Home Loan~~
Enjoy **0%** monthly interest on your Home Loan!
*Only for the first 100 buyers

Scan this QR to enjoy **the great upgrade**!


ASBL
LANDMARK
THE GREAT
UPGRADE
6.6 Sprawling Acres
G+19 & 20 Floors
3, 3.5, 4 BHKs
*Artistic Representation
CLUBHOUSE
to House is your NEW and improved
LIFESTYLE
Designed to give you more ameneties per flat, with 35+ Amenities to cater to your every want. Including - Temple and Cultural Workshop, Party Halls and a Panchatantra Kids play area and many more...
0 ZERO BURDEN OFFER!
Where we reimburse your monthly Home Loan interest!
Scan this QR to enjoy the great upgrade!
*T&C Apply
asbl.in/landmark
080 452 48944
TG RERA: P02200008770
Building Permit No: 2527/GHMC/KPL/2024-BP
A project by Kleitos Ventures Pvt Ltd (A subsidiary of Ashoka Builders India Pvt Ltd)

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

జనవరి, 2025 సంపుటి 14 , సంచిక 8

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc


HAPPY Makar Sankranti



విశాఖలో మోదీ పర్యటన సక్సెస్ రూ. 2 లక్షల కోట్లకు పైగా అభివృద్ధిపనులకు శ్రీకారం 8వ పేజీలో...



సింగపూర్ దక్షిణ భారత బ్రాహ్మణ సభ 100వ వార్షికోత్సవం - అతిరుద్ర మహాయాగం 11 వ పేజీలో...




ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) నూతన కార్యవర్గం, అధ్యక్షునిగా చంద్రశేఖర్ రెడ్డి పొట్టిపాటి 13వ పేజీలో...




సంక్రాంతికి సందడి చేయనున్న భారీ హీరోల సినిమాలు 16-17వ పేజీలో...




మలేసియా ఆంధ్ర అసోసియేషన్ (MAA) ఆధ్వర్యంలో మలేషియాలో సంక్రాంతి సంబరాలు 14వ పేజీలో...





# మోదీ పర్యటనతో కువైట్‌తో బలపడిన బంధం

కువైట్ రాజు షేక్ మెషల్ అల్ అహ్మాద్ అల్ జబేర్ అల్ సబా ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల కువైట్‌లో పర్యటించారు. ఆయన పర్యటన ఫలప్రదమైంది. భారతదేశ ప్రధానమంత్రి కువైట్‌లో 43 ఏళ్ల తరువాత పర్యటించడంతో ఈపర్యటనపై అందరి దృష్టి నిలిచింది. 1981లో అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ కువైట్‌లో పర్యటించారు. మోదీ డిసెంబర్ 21వ తేదీ కువైట్ సిటీలో 'హలా మోదీ' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని కువైట్‌లో నివసిస్తున్న భారతీయులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రపంచ ప్రగతిలో మన భారతీయులు గణనీయమైన పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. కువైట్ సిటీ: ఏటా వందలాది మంది భారతీ-యులు కువైట్ వస్తూ కువైట్ సమాజానికి భారతీయతను పరిచయం చేశారని ప్రవాస భారతీయులను ప్రధానమంత్రి మోదీ ప్రశంసించారు. భారతదేశ ప్రతిభ, సాంకేతికత, సంప్రదాయాలను మేళవించి కువైట్ నేలను నైపుణ్య రంగులతో నింపారని అన్నారు. ఇంత మంది భారతీయులను ఒకేచోట చూడం ఎంతో ఆనందంగా ఉందని, 'మినీ ఇండియా'లా కనిపిస్తోందని అన్నారు. రెండ్రోజుల కువైట్ పర్యటనలో భాగంగా ప్రవాస భారతీయులతో శనివారం సాయంత్రం నిర్వహించిన 'హలా మోదీ' కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. రెమిటెన్స్‌లను స్వీకరించడంలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందంటే మీరంతా కష్టపడి పనిచేస్తుండటం వల్లే సాధ్యమైందని ఉన్నారు. కువైట్-భారత్ మధ్య ఎప్పుడూ సత్సంబంధాలు కొనసాగుతూనే వస్తున్నాయని, ఈ దేశ నేతలతో ఎప్పుడు మాట్లాడినా భారతీయుల గురించి ప్రశంసిస్తుంటారని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. ఇరు దేశాలు అరేబియా సముద్రానికి రెండు వైపులా ఉన్నాయని, కేవలం దౌత్య సంబంధాలే కాకుండా హృదయం సంబంధాలు ఇరుదేశాలను దగ్గర చేస్తున్నాయని అన్నారు. భారత్‌లోని స్టార్టప్‌లు, సాంకేతక నైపుణ్యాలు కువైట్ అవసరాలకు నూతన పరిష్కారాలను చూపించగలవని అన్నారు. కువైట్‌లో పర్యటించడం ఎంతో ప్రత్యేకంగా భావిస్తున్నానని, 43 ఏళ్ల తర్వాత ఒక భారత ప్రధాని ఇక్కడకు వచ్చారని అన్నారు. ఇండియా నుంచి కువైట్ రావడానికి నాలుగు గంటలే పడుతుందని, ప్రధానికి నాలుగు దశాబ్దాలు పట్టిందని చెప్పారు. రెండున్నర గంటల క్రితమే ఇక్కడకు వచ్చాయని, ఇక్కడకు అడుగుపెట్టినప్పటి నుంచి ఎంతో ఆప్యాయతా అనురాగాలు తన చుట్టూరా ఉన్న అనుభూతి కలుగుతోందని అన్నారు. ఇక్కడున్న వారంతా భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చారని, అందర్నీ చూస్తుంటే 'మినీ ఇండియా'లా అనిపిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు.

పర్యటనలో భాగంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అక్కడి గల్ఫ్ స్పిక్ లేబర్ క్యాంప్ ను సందర్శించారు. అక్కడ పనిచేస్తున్న భారతీయ కార్మికులను కలుసుకున్నారు. వారితో కలిసి స్నాక్స్, శీతల పానీయం తీసుకుని వారి యోగక్షేమాలను విచారించారు. దీనికి ముందు కువైట్ సిటీలోని ప్రవాస భారతీయులతో మోదీ సమావేశమయ్యారు. 101 ఏళ్ల మంగళ్ సేన్ హండా అనే మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని కలిసి ఆత్మీయ సంభాషణ చేశారు. అక్కడున్న ప్రవాస భారతీయలను పలకరించారు. రామాయణం, మహాభారతాలను అరబిక్ భాషలోకి అనువదించిన అబ్దుల్లా బరూన్, వాటి పబ్లిషర్ అల్నెసెఫ్‌లను కలుసుకున్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ కువైట్ సిటీలోని మెజెస్టిక్ బయన్ ప్యాలెస్‌లో కువైట్ రాజు, ప్రధాని షేక్ మెషల్ అల్ అహ్మాద్ అల్ జబేర్ అల్ సబాతో సమావేశమయ్యారు. మోదీకి రాజు సాదర స్వాగతం పలికారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను నూతన శిఖరాలకు చేర్చే దిశగా చర్చలు జరిపారు. ఐటీ, ఫార్మాస్యూటికల్స్, ఫిన్‌టెక్, మౌలిక సదుపాయాలు, భద్రత తదితర కీలక రంగాల్లో పరస్పర సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై విస్తృతస్థాయిలో సంప్రదింపులు జరిపారు. రెండు దేశాల మధ్య ద్వైపాకిక్ష సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయానికొచ్చారు. కువైట్‌లో నివసిస్తున్న 10 లక్షల మంది భారతీయుల సంక్షేమానికి సహకరిస్తున్నందుకు కువైట్ రాజుకు ప్రధాని మోదీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తమదేశ అభివృద్ధి ప్రయాణంలో భారతీయులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వెలకట్టలేని సేవలు అందిస్తున్నారని రాజు ప్రశంసించారు. భారత్‌లో పర్యటించాలని కువైట్ రాజును మోదీ ఆహ్వానించారు. షేక్ మెషల్ సబాతో అద్భుతమైన భేటీ జరిగిందని మోదీ పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టుచేశారు. కీలక రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించామని తెలిపారు. రెండు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని వ్యూహాత్మక స్థాయికి తీసుకెళ్లామని ఉద్ఘాటించారు. రాబోయే రోజుల్లో భారత్, కువైట్ సంబంధాలు ఉన్నతంగా పరిఢవిల్లాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

### అవగాహన ఒప్పందాలు

ప్రధాని మోదీ, కువైట్ రాజు చర్చల సందర్భంగా భారత్, కువైట్ మధ్యపలు అవగాహన ఒప్పందాలు కుదిరాయి. రక్షణ, క్రీడలు, సంస్కృతి, సోలార్ ఎనర్జీ విషయంలో ఒప్పందాలు కుదిరినట్లు అధికార వర్గాలు తెలిపాయి. రక్షణపై కుదిరిన ఒప్పందంలో రక్షణ పరిశ్రమలు, రక్షణ పరికరాల సరఫరా, ఉమ్మడిగా సైనిక విన్యాసాలు, శిక్షణ, నిపుణులు, జవాన్ల మార్పిడి, పరిశోధన-అభివృద్ధిలో పరస్పర సహకారం వంటి అంశాలను చేర్చారు. ప్రస్తుతం కువైట్ నాయకత్వం వహిస్తున్న గల్ఫ్ కో ఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ)తో సహకారాన్ని మరింత పెంచుకోవడానికి భారత్ ఆసక్తి చూపింది.



**కువైట్ రాజు షేక్ మెషల్ అల్‌అహ్మాద్ అల్‌జబేర్ అల్‌సబా డిసెంబర్ 22వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కువైట్ అత్యున్నత పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్' లభించింది. అవార్డు ప్రదానం చేశారు. ఇది మోదీకి దక్కిన 20వ అంతర్జాతీయ గౌరవం. స్నేహానికి చిహ్నంగా దేశాధినేతలు, విదేశీ దౌత్యవేత్తలు, విదేశీ రాజకుటుంబ సభ్యులకు కువైట్ ఇచ్చే అత్యున్నత పురస్కారం ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్ అవార్డు. గతంలో బిల్ క్లింటన్, ప్రిన్స్ చార్లెస్, జార్జ్ బుష్ వంటి విదేశీ నేతలు ఈ పురస్కారం అందుకున్నారు.**


SUMADHURA
PALAIS ROYALE
SUMADHURA®
BUILDING PERMIT
No. BPO/72/2023
(TSIIC - PUPPALAGUDA)
TG RERA REGISTRATION
No. P024000008107
Website: https://rera.telagana.gov.in
100% bespoke homes for the 1% who create legacies
Floating Branded Clubhouse
100% Green Landscape
Pinnacle of Contemporary Elegance
7.35 Acres | 4 & 5 BHK Residences | 3,800 - 6,610 sqft. | 523 Luxurious Apartments
Scan for location
Financial District, Hyderabad
7901 170 005
www.sumadhurapalaisroyale.com
Disclaimers: All information, images and visuals shown are only architect's impression. T&C Apply
MEMBER
NAREDCO
CREDAI
HYDERABAD

**మహా సిటీ**

RNI APTEL/2010/34498

Voume:14 January : 2025 Issue:8

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com


**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44

# చదరంగంలో నారా దేవాంశ్ ప్రపంచ రికార్డ్



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మనవడు, మంత్రి నారా లోకేశ్ తనయుడు 9 ఏళ్ల దేవాంశ్ చదరంగంలో ప్రపంచ రికార్డ్ సృష్టించారు. వేగంగా పావులు కదపడంలో దేవాంశ్ ఈ రికార్డు నెలకొల్పారు. 'వేగవంతమైన చెక్‌మేట్ సాల్వర్ - 175 పజిల్స్' ప్రపంచ రికార్డు కైవసం చేసుకున్నారు. ప్రతిష్ఠాత్మకమైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ నుంచి అధికారిక ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ ఘనత పట్ల నారా కుటుంబం హర్షం వ్యక్తం చేసింది. దేవాంశ్ లేజర్ షార్ప్ ఫోకస్‌తో శిక్షణ పొందడం ప్రత్యక్షంగా చూశానని, ఈ ఘనత పట్ల నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. "దేవాంశ్ ఈ క్రీడను ఎంతో ఇష్టంగా స్వీకరించాడు. గ్లోబల్ అరేనాలో భారతీయ చెస్ క్రీడాకారుల అద్భుతమైన, చారిత్రాత్మక ప్రదర్శనల నుంచి ప్రేరణ పొందాడు. ఈ ఈవెంట్ కోసం గత కొన్ని వారాలుగా రోజుకు 5..6 గంటలు



WORLD BOOK OF RECORDS
LONDON

CERTIFICATE

Master Devaansh Nara
Hyderabad, Telangana
India

Has been included for solving an impressive total of 175 checkmate puzzles from the book "5334 Problems and Games" by László Polgár in 11 minutes and 59 seconds on 18 December 2024 at NTR Bhavan, Hyderabad.

INTERNATIONAL EDITION

UID No. : WIX33698

C. No. - WBR /RC/1518/2024 I Date : 21st December 2024

WORLD BOOK OF RECORDS
www.worldbookofrecords.uk

WIX33698

శిక్షణ పొందాడు. చెస్ పాఠాలు నేర్పిన రాయ్ చెస్ అకాడమీకి ధన్యవాదాలు" అని లోకేశ్ తెలిపారు. దేవాంశ్ సృజనాత్మకంగా చెస్ నేర్చుకునే ఒక డైనమిక్ విద్యార్థి అని కోచ్ కె.రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. 175 సంక్లిష్టమైన ఫజిల్స్‌ని ఆసక్తిగా పరిష్కరించగలిగిన మానసిక చురుకుదనం అతని



సొంతమన్నారు. దేవాంశ్ చదరంగ ప్రయాణంలో ఇదొక మైలురాయి అని వెల్లడించారు. దేవాంశ్ చదరంగ ప్రయాణంలో ఇదొక మైలురాయి అని వెల్లడించారు.

దేవాన్ష్ ప్రదర్శనపై తాత, ముఖ్యమంత్రి చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. 'వెల్‌డన్ నారా దేవాన్ష్' అంటూ 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. 'ప్రపంచ రికార్డు సాధించిన దేవాన్ష్‌కు నా అభినందనలు. దీని కోసం కొన్ని నెలలుగా ఎంతో శ్రద్ధతో కష్టపడ్డావు. నిన్ను చూసి గర్వపడుతున్నా లిటిల్ గ్రాండ్ మాస్టర్' అని ట్వీట్ చేశారు. మంత్రులు కె.అచ్చెన్నాయుడు, రాంప్రసాద్‌రెడ్డి, కె.పార్థసారథి కూడా దేవాన్ష్‌కు అభినందనలు తెలిపారు. లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి కూడా తనయుడి ప్రదర్శన పట్ల సంతోషం వ్యక్తం చేశారు.





# హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన డబ్ల్యుటీఎఫ్ మహాసభలు



హైదరాబాద్‌లోని హెచ్ఐసిసి వేదికగా ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు 3రోజులపాటు వైభవంగా జరిగాయి. జనవరి 3 నుంచి 5వ తేదీ వరకు హెచ్ ఐ సిసి నోవాటెల్ లో ఈ మహాసభలు పలువురి ప్రముఖులతో, విదేశీ ప్రతినిధులతో అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారిని సంఘటిత పరచి, తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, కళలు, సాంప్రదాయ విలువలను, తెలుగు జాతి వారసత్వ సంపదను పరిపోషిస్తూ నేటితరం మరియు భావితరాలకు అందించడానికి తగిన సమావేశాలు, చర్చలు, సమాలోచనలు, కళా ప్రదర్శనలు నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభలను హైదరాబాద్‌లో వైభవంగా నిర్వహించింది. ప్రపంచ తెలుగు సమాఖ్య అధ్యక్షురాలు ఇందిరా దత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పలువురు పాల్గొని మాట్లాడారు. రాజకీయ నాయకులు, సినీకళాకారులు, సాహితీ వేత్తలు, వ్యాపార ప్రముఖులు, ఇతర రంగాలకు చెందినవారు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో పూర్వ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడుగారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భాష ఆగిపోతే శ్వాస ఆగిపోయినట్లేనని, అమ్మలాంటి తెలుగు భాషను అక్కున చేర్చుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పప్పు నెయ్యి కలిపి తినిపించినట్లు తెలుగు భాష మాధుర్యాన్ని తరువాతి తరాలకు అందించాలి. తెలుగువారు గొప్పవారే అన్న పేరు కన్నా, తెలుగు భాషను గొప్పగా చెప్పుకునేలా తెలుగువారు కృషి చేయాలి. వేర్లు భూమిలో ఉండి మొక్కను ఎలా సంరక్షిస్తుందో, అలాగే మనం కూడా మనమూలాలను కాపాడుకున్నప్పుడే భాష, సంస్కృతి పదిలంగా ఉంటుంది. మన భాషతోపాటు ఇతర భాషలను ప్రేమిద్దాం, ప్రాథమిక విద్యలో తెలుగును బోధిస్తున్నట్లే పరిపాలన వ్యవహారాల్లో కూడా మాతృభాషకు ప్రాధాన్యం ఇవ్వాలి. న్యాయస్థానాల్లో కూడా వాదనలు, తీర్పులు కూడా తెలుగులోనే ఉండేలా చూడాలని ఎం. వెంకయ్యనాయుడు కోరారు. మహాసభల ప్రారంభదినం నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడారు.. ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలన్నారు. ఎన్టీఆర్ చేతుల మీదుగా తొలిసారి ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకు..శ్రీకాకుళం నుంచి పాలమూరు వరకు ఎక్కడ ఉన్నా తెలుగువారంతా ఒక్కటే.. అదే తెలుగుజాతి. తెలంగాణ, ఏపీ, ఆస్ట్రేలియా, అమెరికా.. ప్రపంచ నలుమూలల నుంచి ఇక్కడకు వచ్చారు. వివిధ దేశాల సమాఖ్యల అధ్యక్షులు ఇక్కడకు వచ్చారు. నా జీవితంలో ఇది ఎంతో సంతోషకరమైన రోజు. ప్రతి రెండేళ్లకు ఒకసారి ఈ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నాం. తెలుగు భాష, సంప్రదాయాలు, సంస్కృతిపై ఇష్టం, గౌరవంతో ప్రపంచ నలుమూలల నుంచి ఈ కార్యక్రమానికి వచ్చారు. నిజం చెప్పాలంటే.. ఏపీ, తెలంగాణలో ఉండే తెలుగువారికంటే భాష, సంప్రదాయాలను కాపాడేది విదేశాల్లో ఉండే తెలుగువారే" "ఏం చేయాలన్నా ఒక దూరదృష్టి ఉండాలి. ఒక నిర్దుష్టమైన ఆలోచన ఉండాలి. భవిష్యత్‌లో జరగబోయే విషయాలను మనం ముందుగానే ఆలోచించాలి. తగిన విధంగా ముందుకు వెళ్లగలిగితే ఏదైనా సాధ్యమే. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం



తెలంగాణ. 25 సంవత్సరాల్లో ఇది సాధ్యమైంది. తెలుగువారు ఎక్కడున్నా రాణిస్తున్నారు. 1996లో ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాను. ఐటీ తిండి పెడుతుందా అని అప్పట్లో ఎంతో మంది హేళన చేశారు. సెల్‌ఫోన్లు ప్రమోట్ చేస్తే.. ఏమన్నా ఉపయోగమా? అని ప్రశ్నించారు. కానీ ఈరోజు నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారు దూసుకెళ్తున్నారు. ఐటీలో రాణిస్తున్నవారు తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాలి. ఆనాడు తెదేపా ప్రభుత్వం వేసిన పునాది కారణంగానే ఇక్కడ ఆదాయం పెరిగింది. చదువు, సంపద, జనాభాకు అవినాభావ సంబంధం ఉంటుంది. కొన్ని దేశాల్లో జనాభా రేటు తగ్గిపోతోంది. జపాన్, జర్మనీ దేశాలు భారతీయుల వైపు చూస్తున్నాయి"

ఐక్యంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలి అన్నారు. 'దేశ విదేశాల్లో తెలుగువారు గొప్పగా రాణిస్తున్నారు. తెలుగువారు ఎక్కడున్నా పరస్పరం సహకరించుకోవాలి. ఐక్యంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలి. ఏ ఏ రంగాల్లో అవకాశాలు ఉన్నాయో తెలుగువారికి బాగా తెలుసు. విజన్ 2047తో ముందుకెళ్తున్నాం. 2047 నాటికి మనం ప్రపంచంలోనే మొదటి, రెండో స్థానంలో ఉంటాం. చిన్న ఆలోచనతో అనేక మంది తెలుగువారు



కోటీశ్వరులు అయ్యారు. చిన్న ఆలోచనతో ర్యాపిడోను స్థాపించి గొప్పగా రాణించారు.

కో-వర్కింగ్ స్పేస్ ద్వారా వేలమందికి ఉపాధి కల్పిస్తున్నారు. వినూత్నంగా ఆలోచిస్తే మరింత రాణిస్తారు. జీరో పావర్టీ మన లక్ష్యం కావాలి. 90 దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత మనది. టాప్-10లో ఉన్న తెలుగు పారిశ్రామికవేత్తలు ఇతరులకు మెంటార్‌గా ఉండాలి. ఎక్కడున్నా.. ఎలా ఉన్నా.. పుట్టిన రాష్ట్రాన్ని మర్చిపోవద్దు. ఇప్పుడు చేయాల్సింది హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్. టెక్నాలజీని సరిగా వినియోగించుకుంటే ప్రపంచాన్ని జయించవచ్చు. తెలుగు వారికి గౌరవం తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్. తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి ఎంతో సేవ చేశారు. తెలుగు భాష వికాసానికి రామోజీరావు ఎంతో కృషి చేశారు" అని చంద్రబాబు అన్నారు. ప్రపంచ తెలుగు సమాఖ్యకు 1993లో శ్రీకారం చుట్టారు. తొలి మహాసభలు 1996లో హైదరాబాద్‌లో జరిగాయి. దాదాపు 30 ఏళ్లకు మళ్లీ ఇప్పుడు రెండోసారి నగరంలో నిర్వహిస్తున్నారు. రెండేళ్లకు ఒకసారి తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించారు. హైదరాబాద్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నం, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, సింగపూర్, దుబాయ్, మలేసియాలలో మహాసభలు జరిగాయి. మళ్ళీ ఇప్పుడు హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ మహాసభల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మాట్లాడారు. జాతీయ రాజకీయాల్లో ప్రభావం చూపించడంలో తెలుగువారి పాత్ర సన్నగిల్లుతోందని, ఈ విషయంలో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అన్నారు. దేశంలో హిందీ తర్వాత అత్యధిక ప్రజలు మాట్లాడే తెలుగు భాషను, ఉనికిని, మనుగడను, మన సంప్రదాయాన్ని కోల్పోకుండా కాపాడుకోవలసిన అవసరం ఉందని చెప్పారు. మూడు దశాబ్దాల క్రితం దివంగత ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రపంచ తెలంగాణ సమాఖ్య ప్రారంభమైంది.



# విశాఖలో మోదీ పర్యటన సక్సెస్ రూ. 2 లక్షల కోట్లకు పైగా అభివృద్ధిపనులకు శ్రీకారం



ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణంలో ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన విజయవంతమైంది. ఏపీ చరిత్రలోనే నిలిచిపోయే రూ. 2 లక్షల కోట్లకు పైగా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. రాష్ట్ర మౌలిక సదుపాయాలు, ఆర్థిక వ్యవస్థ, కనెక్టివిటీని పెంచడంలో ఈ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడతాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 60 ఏళ్ల విరామం తర్వాత దేశంలో మూడోసారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇదే తన తొలి అధికారిక కార్యక్రమమన్నారు. ఆంధ్ర ప్రజలు ఇచ్చిన అద్భుతమైన స్వాగతం, ఈ రోజు ప్రజలు నన్ను స్వాగతించిన తీరు అమితంగా ఆకట్టుకుందన్నారు . ఏపీ సీఎం చంద్రబాబు నాయుడి ప్రతి మాటను గౌరవిస్తానన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నేను భరోసా ఇస్తున్నానని, కలిసికట్టుగా చంద్రబాబు లక్ష్యాలను కచ్చితంగా సాధిస్తామని ప్రదాని మోదీ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో అవకాశాలకు, అవకాశాలకు కొదవలేదు. దేశాభివృద్ధిలో ఈ రాష్ట్రం కీలకపాత్ర పోషించడమే కాకుండా కొత్త అభివృద్ధికి ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రశంసిస్తూ, 'చంద్రబాబు చెప్పినది దేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు స్ఫూర్తిదాయకం. ఆయన ప్రతి మాటలో అభివృద్ధి, సంకల్ప స్ఫూర్తి ప్రతిఫలిస్తుంది. ఆయన చెప్పిన అన్ని ఆలోచనలను అందరం కలిసి నెరవేరుస్తామని" ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. అభివృద్ధి దిశగా కలిసి ముందుకు సాగుదామని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. భవిష్యత్‌లో నూతన సాంకేతికతలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ మారాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మా విజన్ అని అన్నారు ప్రధాని. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సేవ చేయడమే మా సంకల్పమన్నారు. ఆంధ్రప్రదేశ్ 2047 నాటికి దాదాపు 2.5 ట్రిలియన్ డాలర్ల సంపాదించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దృక్పథాన్ని సాకారం చేసేందుకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 2047లో బంగారు ఆంధ్రకు శ్రీకారం చుట్టింది. ఇందులో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కూడా ఆంధ్రప్రదేశ్ ప్రతి లక్ష్యంతో భుజం భుజం కలిపి పని చేస్తోంది. అందుకే కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్ల పథకాల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.



కొత్తగా ప్రారంభించే ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కొత్త పుంతలు తొక్కుతాయన్నారు ప్రధాని మోదీ. ఆంధ్ర ప్రదేశ్ ఇన్నోవేషన్ స్వభావం కారణంగా ఐటి, టెక్నాలజీకి కేంద్రంగా ఉంది. కొత్త, భవిష్యత్తు సాంకేతికతలకు ఆంధ్రా కేంద్రంగా మారాల్సిన సమయం ఆసన్నమైంది. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం కంటే మనం ముందంజలో ఉందామన్నారు. గ్రీన్ హైడ్రోజన్ అభివృద్ధి చెందుతున్న క్షేత్రం అని ఆయన అన్నారు. దేశం 2023లో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను ప్రారంభించింది. 2030 నాటికి ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయడమే లక్ష్యం. ఇందుకోసం తొలిదశలో రెండు గ్రీన్ హైడ్రోజన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తానన్నారు ప్రధాని. అందులో మన విశాఖపట్నం ఒకటి. భవిష్యత్తులో ఇంత పెద్దఎత్తున గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసే సదు-పాయం ఉన్న ప్రపంచంలోని అతికొద్ది నగరాల్లో విశాఖపట్నం నిలుస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. ఈ గ్రీన్ హైడ్రోజన్ కేంద్రం అనేక ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది మరియు ఆంధ్రప్రదేశ్‌లో తయారీ పర్యావరణ వ్యవస్థను కూడా సృష్టిస్తుందని మోదీ స్పష్టం చేశారు.

విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వేజోన్ ఏర్పాటుచేయడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చాలా కీలకమని ప్రధాని పేర్కొన్నారు. ఇప్పుడు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులతో రాష్ట్రంలో రైలు, రోడ్డు మార్గాల అనుసంధానం పెరుగుతుంది. ఇప్పటికే రైల్వే లైన్లు నూరుశాతం విద్యుదీకరణ జరిగిన రాష్ట్రాల్లో ఏపీ ఉంది. రాష్ట్రంలో 70కి పైగా రైల్వేస్టేషన్లను అమృత్‌భారత్ పథకంలో అభివృద్ధి చేస్తున్నాం. సులభతర ప్రయాణానికి వీలుగా ఏడు వందేభారత్, అమృతభారత్ రైళ్లు నడుపుతున్నాం. ఏపీలో మౌలిక వసతుల విప్లవానికి ఇది దారితీస్తుంది. మెరుగైన సౌకర్యాలు, అనుసంధానం వల్ల రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. సులభతర జీవనం, సులభతర వాణిజ్యానికి ఊతం లభిస్తుంది. ఆంధ్రప్రదేశ్ నిర్దేశించుకున్న 2.5 ట్రిలియన్ల ఆర్థికవ్యవస్థ సాధనకు ఇది పునాదిగా నిలుస్తుంది.


విశాఖతో పాటు, ఏపీలోని తీర ప్రాంతాలు కొన్ని శతాబ్దాలుగా సముద్ర వాణిజ్యానికి ముఖద్వారాలు. ఇకపైనా కీలక భూమిక నిర్వహిస్తాయి. సముద్ర వాణిజ్య అవకాశాల్ని పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు 'బ్లూ ఎకానమీ పాలసీ'ని మిషన్ మోడ్‌లో అమలు చేస్తున్నాం. అందులోభాగంగానే విశాఖలోని ఫిషింగ్ హార్బర్‌ని ఆధునికీకరిస్తున్నాం. దీనివల్ల చేపల వేటపై ఆధారపడి జీవనం సాగించే మత్స్యకార సోదర, సోదరీమణులకు ఆదాయం పెరుగుతుంది. మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇస్తున్నాం. వారి భద్రతకు చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు. దేశంలోని ప్రతి రంగంలో సమ్మిళిత, సమగ్ర అభివృద్ధి జరగాలని, అప్పుడే అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకూ అందుతాయని ఆయన పేర్కొన్నారు.

విజయం అన్నది కామన్. కానీ ఘన విజయాలు సంచలన విజయాలు మాత్రం అరుదుగా వస్తూంటాయి. అలాంటి భారీ విజయం ఏపీ ప్రజలు ఎన్డీయే కూటమికి 2024 ఎన్నికల్లో కట్టబెట్టారు. దాంతో ఈ గొప్ప విజయం తరువాత ఏపీకి తొలిసారి ప్రధాని నరేంద్ర మోడీ వచ్చారు. విశాఖ వేదికగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలుగులోనే ఏపీ ప్రజలకు ధన్యవాదాలు చెప్పారు. మీరు ఇంతటి అనూహ్య విజయం ఇచ్చారు. ఎంతో హుషారుగా మాట్లాడిన మోడీ ఏపీ ప్రజల అభిమానం మరచిపోలేను అన్నారు. అంతే కాదు అయిదేళ్ళ తరువాత ఏపీలో తిరిగి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చింది అని చెప్పి హర్షం వ్యక్తం చేశారు. ఏపీలో ఎన్డీయే కూటమిని ఆదరించిన ప్రజలకు తాను అండగా ఉంటాను అని మనసు విప్పి ప్రధాని చెప్పారు. అంతే కాదు చంద్రబాబు విజన్‌కి ఆయన ఆలోచనలకు కేంద్రం పూర్తిగా మద్దతు ఇస్తుందని సభా సాక్షిగా ప్రకటించారు. ఏపీకి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ముందుకు నడిపిస్తామని ఆర్థికంగా ఏపీ బలోపేతం అయ్యేలా చూస్తామని కూడా ప్రకటించారు. చంద్రబాబు దార్శనికతను పదే పదే మోడీ మెచ్చుకోవడం ప్రసంగంలో కనిపించింది. అంతే కాదు ఏపీ అభివృద్ధిలో అగ్రగామిగా ఉంటుదని మంచి ఫ్యూచర్ ఉందని కూడా ఆయన చెప్పుకొచ్చారు.

చంద్రబాబు తన స్పీచ్ లో అయితే మోడీ స్ఫూర్తితో ఏపీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పోలవరం అమరావతి వంటి రెండు ల్యాండ్ మార్క్ డెవలప్మెంట్స్ ని కూడా సుసాధ్యం చేసి చూపిస్తామని చెప్పారు. ప్రధానిగా మోడీ పనితీరు భేష్ అని బాబు కితాబు ఇచ్చారు. ఒకేసారి 2 లక్షల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించడం ఇప్పటిదాకా ఎక్కడా జరగలేదని బాబు అన్నారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి ప్రధానితో కలసి సభను పంచుకున్న పవన్ కళ్యాణ్ మోడీని ఆకాశానికి ఎత్తేశారు. కన్యాకుమారి నుంచి జమ్మూకశ్మీర్ వరకు ప్రధాని మోదీ భారతదేశాన్ని ఏకం చేశారని అన్నారు. అంతే కాదు భారత్‌ను ప్రపంచంలోనే మూడో అత్యంత శక్తివంతమైన దేశంగా మార్చిన ఘనత మోదీకి దక్కిందని అన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలకు వారి పరిసరాల శుభ్రత భాధ్యతను తెలియజేస్తే అది స్వచ్ఛ భారత్ అవుతుంది. అదే కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ప్రజల్లో ధైర్యసాహసాలు నింపితే అది ఒక బలిష్టమైన, పటిష్టమైన భారత్ అవుతుంది.




RADHEY
GROUP
BUILT ON TRUST
Make Your Big Move
WITH THE PIONEERS OF BACKYARD VILLAS & KID-VENTURE HOMES IN HYDERABAD.
NRI FRIENDLY INVESTMENT OPTIONS
EXCITING COMMUNITIES IN THRIVING LOCATION
VELIMELA, KOLLUR
2, 3 & 3.5 BHK LUXURY APARTMENTS
With 1,50,000 Sq.Ft Stilt - Amenities
10 Acres
7 Towers
1419 Units
1325 to 2610 Sft
9100 76 76 76
Rera No: P01100006237
www.radheyconstructions.com/skye
RADHEY skye
RAAGA
4 & 5 BHK SIGNATURE VILLAS
With 50,000 Sft Luxurious Clubhouse
28 Acres
292 Villas
220-800 Sqyds
3756 to 6500 Sft
9100 52 52 52
Rera No: P01100006135
www.radheyconstructions.com/raaga
www.radheyconstructions.com



# ట్రంప్ పాలనపై అందరి దృష్టి...

అమెరికా కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈలోగా పలు పదవులకు కొత్తవారిని నియమిస్తున్నారు. ఇప్పటి వరకు ఐదుగురు భారత అమెరికన్లను కీలక పదవులకు అప్పగించారు. అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై వైట్‌హౌస్ సీనియర్ పాలసీ అడ్వైజర్‌గా వెంచర్ క్యాపిటలిస్ట్ శ్రీరామ్ కృష్ణన్‌ను ఎంచుకోవడంతోనే సమస్య మొదలైంది. దీనికి ట్రంప్ వర్గంలోని కొందరు మద్దతుదారులు నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. నైపుణ్యం కలిగిన వలసదారుల కోసం గ్రీన్‌కార్డుల విషయంలో ఉన్న పరిమితులను తొలగించాలని గతంలో శ్రీరామ్ వ్యాఖ్యానించారు. మరోవైపు అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో హోరాహోరీ పోరులో విజయనాదం చేసిన డొనాల్డ్ ట్రంప్ ప్రెసిడెంట్ పీఠంపై కూర్చున్నాక ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారు? పాలన ఎలా ఉంటుంది? అనే ఆసక్తికర అంశాలతోపాటు, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నూతన ప్రభుత్వంలో ఎలాంటి పాత్ర పోషిస్తారనేది ఇప్పుడు అతిపెద్ద చర్చనీయాంశమైంది. కొత్తగా సృష్టించిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ(డోజ్)కు సహ సారథిగా కొనసాగాల్సిన మస్క్ ఏకంగా అధ్యక్షుడి నిర్ణయాల్లో కలగజేసుకుంటున్నారనేది ప్రధాన ఆరోపణ. ఇందుకు బలం చేకూర్చే ఘటనలు తరచూ జరగడం చూస్తుంటే అధ్యక్ష పీఠంపై పేరుకే ట్రంప్ కూర్చున్నా నిర్ణయాధికారం మస్క్‌దేనన్న రాజకీయ పండితుల విశ్లేషణలు ఇప్పుడు సగటు అమెరికన్‌ను ఆలోచనల్లో పడేస్తు న్నాయి. మేక్ అమెరికా గ్రేట్ ఎగేన్ నినాదంతో దూసుకొచ్చి పీఠంపై పెత్తనాన్ని ఖరారుచేసుకున్న ట్రంప్‌కు బదులు సొంత వ్యాపార ప్రయోజనాలే పరమావధిగా నడుచుకునే నయా ప్రపంచ కుబేరుడు మస్క్ ఆలోచనలే ప్రభుత్వ నిర్ణయాలుగా అమలుకాబోతున్నాయని డెమొక్రాట్లు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇందులో నిజమెంతో తెలియాలంటే మరో నాలుగు వారాలు ఆగక తప్పదు.

టెస్లా సీఈవోగా, ప్రపంచ కుబేరుడుగా సుపరిచిత మస్క్ అమెరికా రాజకీయాల్లో మొత్తం తలదూర్చేసి ట్రంప్‌ను ఎలాగైనా గెలిపించాలని కంకణం కట్టుకున్నారు. వేల కోట్లరూపాయల సొంత డబ్బును ట్రంప్ ప్రచారం కోసం నీళ్లలా ఖర్చుచేశారు. డోజ్‌కు సారథ్యం వహిస్తూ అమెరికా ప్రభుత్వ అనవసర ఖర్చులకు కత్తెర వేసే పనిని తన భుజాలకెత్తుకున్నారు. అంతటితో ఆగకుండా అమెరికా తాత్కాలిక బడ్జెట్ అయిన ద్రవ్య వినిమయ బిల్లులోనూ వేలు పెట్టారు. అమెరికా తలపై షట్‌డౌన్ కత్తి వేలాడుతున్నా సరే ఈ బిల్లు ఆమోదం పొందకూడదని మస్క్ తెగేసి చె

కొద్దిసేపటికే ట్రంప్ సైతం అదే పాటపాడటం గమనార్హం. పార్లమెంట్‌లో ఆ బిల్లును వ్యతిరేకించాలని సొంత పార్టీ రిపబ్లికన్ నేతలకు ట్రంప్ హెచ్చరికలు జారీచేశారు. ప్రతి అంశంలో కలగజేసుకోవడం చూస్తుంటే మస్క్ అప్రకటిత ప్రధానమంత్రి హోదా వెలగబెట్టడం ఖాయంగా కనిపిస్తోందని డెమొక్రాట్లతోపాటు కొందరు రిపబ్లికన్ పార్లమెంట్ సభ్యులూ ఆరోపిస్తున్నారు. "'ఎక్స్'ను మస్క్ కొనుగోలుచేశారుకాబట్టి సరిపోయింది. లేదంటే ద్రవ్య బిల్లులో ఏముందో మాకు కూడా తెలిసేదికాదు. 'ఎక్స్'పోస్ట్‌ల ద్వారానే బిల్లు వివరాలు తెల్సుకున్నాం"అని రిపబ్లికన్ సెనేటర్ విలియం ఫ్రాన్సిస్ హగెర్టీ వ్యాఖ్యానించారు. ఈ ఆరోపణలను ట్రంప్ కొట్టిపారేశారు. ఆరిజోనా రాష్ట్రంలోని ఫీనిక్స్ సిటీలో ట్రంప్ పాల్గొన్న అమెరికాఫేస్ట్ కార్యక్రమంలో ప్రేక్షకులు 'అధ్యక్షుడు మస్క్'అంటూ నినాదాలు ఇవ్వడంతో ట్రంప్ స్పందించారు. పీఎం కాకపోతే ఏకంగా ప్రెసిడెంట్ అవుతారని డెమొక్రాట్ల చేసిన వ్యంగ్య



వ్యాఖ్యలపై ట్రంప్ మాట్లాడారు. "మస్క్ ఏనాటికీ అధ్యక్షుడు కాలేడు. నా సీటు భద్రం. ఆయన అమెరికాలో పుట్టలేదుగా. అమెరికా రాజ్యాంగం ప్రకారం అమెరికా గడ్డపై పుట్టిన వ్యక్తికే అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసే అర్హత ఉంటుంది"అని ట్రంప్ అన్నారు. మస్క్ దక్షిణాఫ్రికాలో పుట్టారు.

అమెరికా దేశ ప్రయోజనాలకంటే మస్క్ సొంత వ్యాపారానికే అధిక ప్రాధాన్యతనిస్తున్నారని దిగువసభ సభ్యురాలు డెమొక్రటిక్ నేత రోసా డీలారో ఆరోపించారు. "చైనాలోని షాంఘైలో టెస్లా కంపె నీ పెట్టుబడులపై అమెరికా పార్లమెంటరీ కమిటీ సమీక్ష జరగాలి. దానిని మస్క్ అడ్డుకుంటున్నారు. దీనిపై మస్క్ సరైన వివరణ ఇవ్వలేదు పైగా ఆమె ను పార్లమెంట్ నుంచి బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఎవరినీ లెక్కపెట్టని ట్రంప్.. మస్క్‌కు ప్రస్తుతానికి అగ్ర తాంబూలం ఇస్తున్నారు. మరి ఈ సఖ్యత ఎన్నా ళ్లు ఉంటుందో చూడాలి మరి. ఈ కామర్స్ పునర్వినియోగం దాకా పట్టిందల్లా బంగారంగా మార్చిన మస్క్‌కు అమెరికా వ్యాపారవర్గాల్లో, యువతలో ఎనలేని క్రేజ్ ఉంది. అన్ని ఖండాల్లో వ్యాపారాలు, అంతర్జాతీయంగా వ్యాపారదిగ్గజాలు, అగ్రనేతలతో సత్సంబంధాలు, అమెరికా ప్రభుత్వం నుంచి బిలియన్ డాలర్ల భారీ కాంట్రాక్టులు, శాటిలైట్ ఇంటర్నెట్ వ్యవస్థ, సొంత ఉపగ్రహాలు, సొంత సోషల్‌మీడియా నెట్‌వర్క్‌లతో విశ్వవ్యాప్తంగా వ్యాపారాన్ని విస్తరించిన మస్క్.. అమెరికా పాలననూ శాసిస్తారని ఇప్పటికే పుకార్లు మొదలయ్యాయి.

హెచ్ 1బీ వీసాలపై రగడలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వీటికి అనుకూలంగా మాట్లాడడం.. ఆయన మద్దతుదారుల్ని షాక్‌కు గురి చేసింది. అదే సమయంలో టెస్లా, ఎక్స్, స్పేస్‌ఎక్స్ సంస్థల అధినేత, ప్రపంచ కుబేరుడు ఇలాన్ మస్క్ కాస్త మెత్తబడ్డారు. హెచ్%-%1బీ వీసాల పరిరక్షణ కోసం అవసరమైతే యుద్ధానికైనా సిద్ధమేనని ప్రకటించిన ఆయన.. ఇప్పుడు స్వరం మార్చారు. ఈ పాలసీలో భారీ సంస్కరణలు అవసరం అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. నిపుణులైన ఉద్యోగులకు అమెరికాలో పనిచేసుకొనేందుకు అవకాశం కల్పించేవే హెచ్1బీ వీసాలు. అయితే.. ఈ వీసా వ్యవస్థ సజావుగా నడవడం లేదని.. దానికి భారీ సంస్కరణలు అవసరమని తాజాగా ఇలాన్ మస్క్ అభిప్రాయపడ్డారు. ఈ మే-రకు ఎక్స్‌లో ఓ వ్యక్తి చేసిన పోస్టుకు ఆయన బదులిచ్చారు. హెచ్ 1బీ వీసా మీద సౌతాఫ్రికా నుంచి అమెరికాకు వచ్చి స్థిరపడ్డారు ఇలాన్ మస్క్. అయితే ప్రభుత్వ పాలనలో సమూల సంస్కరణలే లక్ష్యంగా ట్రంప్ కొత్తగా తెస్తున్న డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డోజ్)కు సంయుక్త సారథులుగా ఇలాన్ మస్క్, వివేక్ రామస్వామి ని నియమించారు. అయితే.. అమెరికా ఫస్ట్ అమలుకు ట్రంప్ ఏరికోరి నియమించిన ఈ ఇద్దరే బీ1 వీసా విధానానికి మద్దతు ప్రకటించడం.. ట్రంప్ మద్దతుదారులకు ఏమాత్రం సహించడం లేదు. దీనికి తోడు.. తాజాగా.. వైట్‌హౌస్ ఏఐ సీనియర్ పాలసీ సలహాదారుడిగా భారత అమెరికన్ వెంచర్‌క్యాలిటలిస్టు శ్రీరామ్ కృష్ణన్‌ను ట్రంప్ ఇటీవల నియమించారు. అయితే నిపుణులైన వలసదార్ల కోసం గ్రీన్‌కార్డులపై పరిమితి తొలగించాలని కృష్ణన్ డిమాండ్ చేస్తున్నారు. దీన్ని రిపబ్లికన్ నేతలు తప్పుపట్టారు. ఈ నేపథ్యంలో హెచ్1బీ వీసాలపై రగడ మొదలైంది.

# సింగపూర్ దక్షిణ భారత బ్రాహ్మణ సభ 100వ వార్షికోత్సవం - అతిరుద్ర మహాయాగం

లోకా సమస్తాః సుఖినోభవంతు సర్వేజనా సుఖినోభవంతు అనే భావనతో వందేండ్ల క్రితం ప్రారంభమైన సింగపూర్ దక్షిణ భారత బ్రాహ్మణ సభ శతాబ్దిక (1924 -2024 ) వార్షికోత్సవము సందర్భముగా నిర్వహించిన అతిరుద్ర మహాయాగము మార్గశిర కృష్ణ షష్టి 21-12-2024 నుండి కృష్ణ ఏకాదశి 26-12-2024 వరకు 6 రోజుల పాటు ఘనంగా పిజిపి హాల్, పెరుమాళ్ దేవాలయ ప్రాంగణములో నిర్వహించింది. గత 5 రోజులనుండి అత్యంత విశేషముగా జరుగుతూ కృష్ణ ఏకాదశి 26-12-2024 రోజు మహా పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిసింది. సభ నిర్వహించిన అతి రుద్రం కార్యక్రమం ఇది మొదటిది మరియు సింగపూర్‌లో రెండవది. సింగపూర్‌లో మొట్టమొదటి మహారుద్రం సభ 80వ వార్షికోత్సవాలలో భాగంగా 2004లో నిర్వహించిందని నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భముగా కార్యక్రమము లో ఏర్పాటు చేసిన మహాదేవ, శివ, రుద్ర, శంకర, నీల లోహిత, ఈశాన, విజయ, భీమ, దేవ దేవ, భవోద్భవ, ఆదిత్యమఖలిమొదలైన ఏకాదశ(11) కలశ రుద్రఘన మండపముల వద్ద 121 ఋత్విక్యరేణ్యులు ఏక కాలము నందు రెండు ఏకాదశ రుద్రములు పారాయణ చేస్తూ ఉండగా మరి ఒక 11 మంది ఋత్విక్కులు రుద్ర హోవనము చేస్తూ ఐదు రోజుల పాటు ప్రతి రోజు 2662 రుద్రముల పారాయణ చేసి మహా పూర్ణాహుతి అయిన 6వ రోజు 1331 రుద్రమల పారాయణ తో 16,896 రుద్రములు జపించబడ్డాయి, ఇది ఒక అతిరుద్రం ప్లస్ ఒక మహారుద్రం ప్లస్ ఏడు ఏకాదశ రుద్రాలకు అవసరమైన సంఖ్య కంటే కొంచెం ఎక్కువ. అనంతరము ఏకాదశ కలశ మండపములవద్ద రుద్రము తో అభిమంత్రించిన 121 కలశములతో శ్రీశ్రీ శ్రీ శ్రీ పూర్ణాంబికా సమేత శ్రీ ఆనందేశ్వర మహా స్వామి వారికి అభిషేకము తదనంతరం రుద్రార్చన మహా పూర్ణాహుతులతో అత్యంత వైభవోపేతముగా జరిపించారు. ఈ ఆరు రోజులు సాయంత్రం, వేద పురోహితులు క్రమార్చన చేశారు, తరువాత సామవేద జపం మరియు అవధారయాలు జరిగాయి.

అతిరుద్రం 2024 నిర్వహణలో కీలక పాత్ర పోషించిన %ాణదీదీూ% నిర్వహణ కమిటీలో – %ా% కార్తికేయన్, డాక్టర్ %×% స్వామినాథన్, %చీ% ఆనంద్ చంద్రశేఖర్, బాలాజీ ఉన్నారు. రామస్వామి, గణేష్ రాధాకృష్ణన్, ఈశ్వర్ శ్రీనివాసన్, రాజా రామన్, ఎస్ కృష్ణన్, కె సాయిరామ్, కె రామ ప్రసాద్ మరియు వేణు మాధవ్ మల్లవరపు సభ్యులుగా ఉన్నారు.

ఈ కార్యక్రమంలో ఒక ముఖ్యమైన విశేషం ఏమిటంటే వివిధ దక్షిణ భారత రాష్ట్రాల నుండి 22 మంది గౌరవనీయులైన పండితులు పాల్గొనడం, వారిలో ముగ్గురు హైదరాబాద్‌లోని స్కందగిరి నుండి విచ్చేసారు. సింగపూర్ నుండి 121 మందికి పైగా ఋత్విక్కులతో పాటు, 4 దశాబ్దాలుగా నివాసి సభ పురోహితులచే వేద సంప్రదాయాలలో శిక్షణ పొందారు.



ఇందులో గత దశాబ్దముగా పరమేశ్వరుని సేవలో ఎన్నో వైదిక కార్యక్రమములు చేస్తున్న సింగపూర్ తెలుగు బ్రాహ్మణ సమాజము అతిరుద్రం 1వ రోజు మధ్యాహ్న భోజనం



# విజయవంతంగా సింగపూర్ దక్షిణ భారత బ్రాహ్మణ సభ (SDBBS) ఆధ్వర్యంలో శాస్త ప్రీతి







సింగపూర్ దక్షిణ భారత బ్రాహ్మణ సభ (SDBBS) శాస్త ప్రీతి (నూతన సంవత్సరంలో జరిగే మొదటి కార్యక్రమము)ని 05 జనవరి 2025 నాడు విజయవంతంగా జరుపుకుంది, ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది పైగా భక్తులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు, సంప్రదాయ భజనలు, ప్రత్యేక పాయసం నైవేద్యం మరియు హాజరైన వారందరికీ అన్నదానంతో శాస్తా ప్రీతి ని ఘనంగా నిర్వహించారు.

గణపతి, పూర్వాంగ పూజ మరియు అయ్యప్ప స్వామి ఆవాహనంతో ప్రారంభమైన కార్యక్రమం, సభ పాలక దేవత అయిన పూర్ణాంబికా సమేత శ్రీ ఆనందేశ్వరర్‌కు లఘున్యాసం, రుద్రాభిషేకం మరియు రుద్రగణ పారాయణం జేశారు. తదనంతరం అయ్యప్ప స్వామికి సహస్రనామం, అష్టోత్ర అర్చన, చివరలో అయ్యప్పను కీర్తిస్తూ భజనలు చేశారు.

ఈ కార్యక్రమములో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత విజయా మోహన్ తన బృందంతో అయ్యప్ప స్వామి ముందర వేసిన రంగవల్లి చూపురలను విశేషంగా ఆకట్టుకుంది. రంగవల్లిలో ఉపయోగించిన వివిధ రకాల రంగులు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరియు దైవత్వాన్ని జోడించాయి. రాంకుమార్ మరియు అతని బృందం నామసంకీర్తన భజనలతో పాటు బృందంలోని కొంత మంది స్త్రీలు శ్రీకృష్ణుని మూర్తి చుట్టూ చేసిన కోలాట నాట్య ప్రదర్శన ప్రేక్షలకులను మంత్రముగ్దుల్ని చేసింది. కార్యక్రమము-ంలో పాల్గొన్న భక్తులు ఎంతో తన్మయత్వంతో అయ్యప్పస్వామి భక్తి గీతాలను ఆలపించారు. సభా ట్రస్టీలలో ఒకరైన శంకర్ తాళాల (కంజీర) కళాకారుడిగా భజనలో పాల్గొనడం విశేషం. ఉత్తరాంగ పూజానంతరం పడి పాట్టుతో 18 మెట్లపై దీపాలు వెలిగించారు. శబరిమలై లో రోజు ముగింపు పాటగా పాడే ప్రసిద్ధ హరివరాసనంతో కార్యక్రమము ముగిసింది.

SDBBS అధ్యక్షులు కార్తీక్, సెక్రటరీ ఆనంద్ చంద్రశేఖర్ మరియు కార్యక్రమ ప్రధాన నిర్వాహకులు మణికండన్ మాట్లాడుతూ కార్యక్రమము విజయవంతం కావడానికి విశేష కృషి చేసిన రాంకుమార్ మరియు అతని బృందం, విజయా మోహన్ మరియు ఆమె బృందం, కళై (AV వీడియో) తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే కార్యక్రమానికి సహకరించిన పెరుమాళ్ టెంపుల్, హిందూ ఎండోమెంట్ బోర్డ్ మరియు కవిత ఫ్లవర్స్ (శ్రీ విగ్నేష్) తదితరులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసారు.

కార్యక్రమములో పాల్గొన్న భక్తులకు పెరుమాళ్ ఆలయం నుంచి తెచ్చిన ప్రసాదాన్ని వడ్డించి కార్యక్రమనకు పవిత్రతను చేకూర్చారు.

# ఖతార్ లో తెలుగు ప్రవాసికి ప్రతిష్ఠాత్మక 'సౌత్ ఐకాన్ (ఆంధ్రప్రదేశ్)' పురస్కారం




ఖతార్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక "సౌత్ ఇండియన్ గ్లోబల్ టాలెంట్ అచీవర్స్ (SIGTA) అవార్డ్స్ 2024" వేడుకలో ప్రపంచవ్యాప్తంగా సుపరిచితులైన తెలుగు ప్రవాసి శ్రీ వెంకప్ప భాగవతుల "సౌత్ ఐకాన్ (ఆంధ్రప్రదేశ్)" అవార్డును గెలిచారు. ఖతార్‌లోని తెలుగు సమాజానికి మరియు భారత సమాజానికి ఆయన అందించిన అసాధారణ కృషి, ప్రేరణాత్మక నాయకత్వం, వివిధ రంగాల్లో కనబరచిన విశిష్ట ప్రతిభా పాటవాలు, మరియు సేవలకు గౌరవంగా ఈ అవార్డు ఆయనను వరించింది. "సౌత్ ఐకాన్ అవార్డు" అనేది SIGTA కార్యక్రమంలో అందించబడే అత్యున్నత గౌరవం. విదేశాల్లో నివసిస్తూ తమ మాతృభూమి యొక్క సాంస్కృతిక వారసత్వం మరియు నైతిక విలువలను పరిరక్షించడంలో, వాటిని ప్రోత్సహించడంలో విప్లవాత్మకమైన కృషి చేసిన ప్రవాసులకు ఈ అవార్డు ప్రకటించబడుతుంది. ఖతార్‌లోని ప్రపంచ ప్రఖ్యాత AL MAYASA థియేటర్ (QNCC) లో జరిగిన ఈ ఘనమైన వేడుకకు 2,500 మందికి పైగా ప్రేక్షకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తమిళ, మలయాళ, కన్నడ, తెలుగు చిత్ర పరిశ్రమల ప్రముఖులు, వ్యాపార, వినోద, సాంస్కృతిక, సేవా, సామాజిక రంగాల నుండి ప్రతిష్ఠాత్మక వ్యక్తులు పాల్గొని తమ అభినందనలు తెలిపి, ఈ కృషికి ఎంతో గౌరవం అర్పించారు.

శ్రీ వెంకప్ప భాగవతుల గారు ఖతార్ మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా తెలుగు భాష, కళలు, సాంస్కృతిక వారసత్వం మరియు సామాజిక సేవలలో చేసిన అసాధారణ కృషికి గాను ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపికయ్యి, అందరి ప్రశంసలు మరియు అభినందనలు పొందారు. శ్రీ వెంకప్ప భాగవతుల మాట్లాడుతూ, "సౌత్ ఐకాన్ (ఆంధ్రప్రదేశ్)" అవార్డు పొందడం గర్వకారణంగా మరియు గౌరవంగా భావిస్తున్నాను. ఈ గౌరవం నా బాధ్యతను మరింత పెంచింది" అని పేర్కొన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుకు సంబంధించి, %టా×+టా% కార్యవర్గం మరియు జ్యూరీ సభ్యులకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "ఈ గుర్తింపు నా ప్రయాణంలో నాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ చెందుతుంది. ఈ అవార్డును నా కుటుంబసభ్యులకు, ఆంధ్ర కళా వేదిక కార్యవర్గ సభ్యులకు, నాకు ప్రేరణగా నిలిచే నా మిత్రులకు, అలాగే ఖతార్‌లోని తెలుగు సమాజానికి అంకితం చేస్తున్నాను." అని ఆయన అన్నారు.




# చికాగోలో నాట్స్ వింటర్ క్లాత్ డ్రైవ్

భాషే రమ్యం.. సేవే గమ్యం నినాదం తో ముందుకు సాగుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్.. చికాగోలో పేదవారి కోసం ముందడుగు వేసింది. గడ్డ కట్టే చలిలో పేదలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు వారి కోసం వింటర్ క్లాత్ డ్రైవ్ నిర్వహించింది. ఈ డ్రైవ్ ద్వారా చలికాలంలో వేసుకునే స్వెట్టర్లు, కోట్లు సేకరించింది. చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో సామాజిక సేవ అనేది అలవాటు చేసేందుకు ఈ వింటర్ డ్రైవ్‌ని నాట్స్ ఎంచుకుంది. చికాగో నాట్స్ సభ్యులు, తెలుగు కుటుంబాలకు చెందిన వారు ఈ వింటర్ క్లాత్ డ్రైవ్‌లో స్వెట్టర్లు, కోటులు, బూట్లు విరాళంగా ఇచ్చారు.. నాట్స్ చికాగో బృందం ఇలా సేకరించిన వాటిని చికాగోలోని అరోరా ఇల్లినాయిస్‌లో ఉన్న గుడ్ విల్ సంస్థకు విరాళంగా అందించింది. గుడ్‌విల్ సంస్థ నిరాశ్రయులకు, పేదలకు చలికాలంలో వారికి కావాల్సిన సాయం చేస్తుంటుంది.  నాట్స్ నిర్వహించిన వింటర్ క్లాత్ డ్రైవ్‌లో పాల్గొన్న చిన్నారులను నాట్స్ అధ్యక్షుడు మదన్ పాములపా3టి  అభినందించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సేవా పథం వైపు నడిపిస్తున్నందుకు వారికి కూడా ప్రత్యేకంగా ప్రశంసించారు. థ్యాంక్స్ గివిండే సందర్భంగా నాట్స్ చికాగో విభాగం చేపట్టిన వింటర్ క్లాత్ డ్రైవ్ సామాజిక సేవలో నాట్స్ వేసిన మరో ముందడుగు అని నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని అన్నారు. ఈ డ్రైవ్‌లో పాల్గొన్న నాట్స్ చికాగో బృంద సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. నాట్స్ వింటర్ క్లాత్ డ్రైవ్ కార్యక్రమాన్ని నాట్స్ చాప్టర్ కోఆర్డినేటర్లు హవేల మద్దెల, బిందు వీడులమూడి, లక్ష్మి బొజ్జ, రోజా సీలంశెట్టి, చంద్రిమ దాడి, సిరిప్రియ బాచు, భారతి కేశనకుర్తి, భారతి పుట్ట, సింధు కాంతంనేని, ప్రియాంకా పొన్నూరు, వీర తక్కెలపాటి, అంజయ్య వేలూరు, ఈశ్వర్ వడ్లమన్నాటి  తదితరులు చక్కటి ప్రణాళిక, సమన్వయంతో నిర్వహించారు. వింటర్ క్లాత్ డ్రైవ్ విజయంలో కీలక పాత్ర పోషించిన వాలంటీర్లు సుమతి నెప్పలాలి, రాధ పిడికిటి, బిందు బాలినేని, రామ్ కేశనకుర్తి, పాండు చెంగలశెట్టి, ప్రదీప్ బాచు, బాల వడ్లమన్నాటి, వీర ఆదిమూలం, రాజేష్ వీడులమూడి, శ్రీకాంత్ బొజ్జ, గోపీ ఉలవ, గిరి మారిని, వినోత్ కన్నన్, అరవింద్ కోగంటిలకి చికాగో నాట్స్ చాప్టర్ కోఆర్డినేటర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యులు శ్రీనివాస్ పిడికిటి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఆర్‌కే బాలినేని, హరీష్ జమ్ముల, ఎమాన్యూల్ నీల, కిరణ్ మందాడి, రవి తుమ్మల, కిషోర్ నారె, మురళి మేడిచర్ల, రాజేష్ కాండ్రు మరియు బోర్డ్ సభ్యులుగా ఉన్న మూర్తి కోప్పాక, మహేశ్ కాకర్ల, శ్రీనివాస్ అరసాడ , శ్రీనివాస్ బొప్పన, డా. పాల్ దేవరపల్లిలు ఈ వింటర్ క్లాత్ డ్రైవ్‌కు తమ మద్దతు, సహకారం అందించినందుకు నాట్స్ చికాగో విభాగం ధన్యవాదాలు తెలిపింది.














# ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) నూతన కార్యవర్గం, అధ్యక్షునిగా చంద్రశేఖర్ రెడ్డి పొట్టిపాటి






డాలస్ లో జరిగిన గవర్నింగ్ బోర్డు సమావేశంలో ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం టాంటెక్స్ నూతన కార్యవర్గం ఏర్పాటువిశేషాలు


ప్రియ పాత్రికేయ మిత్రులారా మీకు సు నమస్సులు ..! గత కొన్ని సంవత్సరాలుగా ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం చేపడుతున్న అన్ని కార్యక్రమాలకి హృదయపూర్వక సహకారం అందిస్తున్న మీకు ముందుగా ధన్యవాదాలు.

శ్రీ చంద్రశేఖర్ రెడ్డి పొట్టిపాటి అధ్యక్షునిగా ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం( టాంటెక్స్ ) నూతన కార్యవర్గం ఏర్పాటుచేయడం జరిగిందని తెలియ చేయడానికి సంతోషిస్తున్నాము. తెలుగు భాష సాహిత్య సాంస్కృతిక రంగాలకు ఎప్పుడూ పట్టం కట్టే ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం టాంటెక్స్ 2025 సంవత్సరానికి ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని జనవరి 5 వ తేదీన డాలస్ లో జరిగిన గవర్నింగ్ బోర్డు సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీ చంద్రశేఖర్ రెడ్డి పొట్టిపాటి సంస్థ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు .ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం టాంటెక్స్ వంటి గొప్ప సంస్థకు అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు స్వీకరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ఉత్తర అమెరికాలోని ప్రతిష్టాత్మకమైన ఈ టాంటెక్స్ సంస్థ ను ముందుండి నడప వలసిన బాధ్యతను తన మీద పెట్టినందుకుఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం టాంటెక్స్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు . పదవీ విరమణ చేస్తున్న 2024 పాలకవర్గము మరియు బోర్డు ఆఫ్ ట్రస్టీస్ కు కృతజ్ఞతాభినందనలు తెలియచేసిన పిమ్మట క్రొత్త కార్య నిర్వాహక బృందానికీ బోర్డు ఆఫ్ ట్రస్టీస్ సభ్యులకూ ఆహ్వానం పలికారు చంద్ర శేఖర్ రెడ్డి పొట్టిపాటి. టాంటెక్స్ సంస్థ ప్రమాణాలను మరింత పెంచే దిశగా తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఇందుకు కార్యనిర్వాహక సభ్య బృందము మరియు పాలక మండలి నుండి పూర్తి సహకారాన్ని ఆశిస్తున్నానని అన్నారు. క్రొత్త పాలక మండలి మరియు కార్యవర్గ బృందాల సూచనలు సహాయ సహకారాలతో సరికొత్త ఆలోచనలతో 2025 లో అందరినీ అలరించే మంచి కార్యక్రమాలు చేయనున్నామని స్థానికంగా ఉన్న తెలుగు వారి ఆశీస్సులు ఆదరణ ఉంటాయని ఆశిస్తున్నానని సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి పొట్టిపాటి అన్నారు .పదవీ విరమణ చేస్తున్న తక్షణ పూర్వాధ్యక్షులు సతీష్ బండారు మాట్లాడుతూ చంద్రశేఖర్ రెడ్డి పొట్టిపాటి నేతృత్వంలో ఏర్పడిన 2025 కార్యవర్గ బృందము నిర్వహించబోయే కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాల్ని అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.అదేవిధంగా 2024 పాలక మండలి అధిపతి సురేష్ మండువ యువత భాగస్వామ్యాన్ని పెంచి టాంటెక్స్ ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలను నిర్వ హించాలని సూచించారు. పాలకమండలి 2024 ఉపాధిపతి హరి సింగం క్రొత్త టీమును అభినందించి ప్రతి కార్ర్యక్రమానికి పాలక మండలి సభ్యుల మద్దతు ఉంటుందని తెలిపారు.

**ఎన్నికైన నూతన కార్యవర్గము:** అధ్యక్షుడు : చంద్ర శేఖర్ రెడ్డి పొట్టిపాటి, ఉత్తరాధ్యక్షులు:మాధవి లోకి రెడ్డి, ఉపాధ్యక్షులు:ఉదయ్ కిరణ్ నిడిగంటి, కార్యదర్శి: దీప్తి సూర్యదేవర సంయుక్త కార్యదర్శి: దీపికా రెడ్డి, కోశాధికారి : విజయ్ సునీల్ సూరపరాజు సంయుక్త కోశాధికారి: లక్ష్మీ నరసింహ పోపూరి, తక్షణ పూర్వాధ్యక్షులు: సతీష్ బండారు, **కార్య వర్గ సభ్యులు:** శ్రీయుతులు లక్ష్మి ఎన్ కోయ, అర్పిత ఓబులరెడ్డి స్రవంతి ఎర్రమనేని, రఘునాధరెడ్డి కుమ్మెత, ఆర్ బీ ఎస్ రెడ్డి శివారెడ్డి వల్లూరు, రవి కదిరి,వీర లెనిన్ తుళ్లూరు, అనిత ముప్పిడి,చైతన్య రెడ్డి గాదె, పార్ధసారథి గొర్ల,శాంతి నూతి, రాజా ప్రవీణ్ బాలిరెడ్డి, **పాలక మండలి బృందము:** అధిపతి : డాక్టర్ కొండా తిరుమల రెడ్డి, ఉపాధిపతి: దయాకర్ మాడ సభ్యులు : శ్రీ యుతులు సురేష్ మండువ, డాక్టర్ శ్రీనాధ వట్టం,హరి సింగం, జ్యోతి వనం

చంద్రశేఖర్ రెడ్డి పొట్టిపాటి ప్రత్యేక ప్రసార మాధ్యమాలైన సాక్షి,ఈనాడు, టీవీ 9, క్రాస్ రోడ్స్ మీడియా, %ఒచీ% లైవ్ , NRI2NRI , తెలుగు టైమ్స్ , నమస్తే NRI లకు కృతజ్ఞతా పూర్వక అభినందనలు తెలియ చేశారు. 2025 పాలక మండలి అధిపతి డాక్టర్ కొండా తిరుమల రెడ్డి టాంటెక్స్ చేపట్టే అన్ని కార్యకలాపాలకు బోర్డు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.అలాగే ఉపాధిపతి దయాకర్ మాడా మొత్తం టీమ్ ని అభినందించి అన్ని కార్యకలాపాలకు బోర్డు సహకారం ఉ ంటుందని హామీ ఇచ్చారు. వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

# అమెరికా మాజీ అధ్యక్షుడు నోబెల్ శాంతి బహుమతి గ్రహీత జిమ్మీ కార్టర్ కన్నుమూత



అమెరికా మాజీ అధ్యక్షుడు, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత జిమ్మీ కార్టర్ కన్నుమూశారు. అనారోగ్య కారణాలతో జార్జియాలోని ప్లెయిన్స్‌లో ఉన్న తన నివాసంలో తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమారుడు జేమ్స్ ఇ. కార్టర్ తెలిపారు. రెండు నెలల క్రితమే (అక్టోబర్ 1న) 100వ పుట్టిన రోజు జరుపుకున్న కార్టర్, అమెరికాకు 39వ అధ్యక్షుడిగా వ్యవహరించారు. దీంతో అమెరికా చరిత్రలో ఎక్కువ రోజులు జీవించిన తొలి ప్రెసిడెంట్‌గా రికార్డు సృష్టించారు. 2002లో నోబెల్ శాంతి పురస్కారం దక్కించుకున్నారు. ప్రస్తుతం ఆయన డెమొక్రటిక్ పార్టీ సభ్యుడిగా ఉన్నారు. 1924 అక్టోబర్ 1న రైతు కుటుంబంలో జన్మించిన జిమ్మీ కార్టర్, అమెరికా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. 1977లో అసాధారణ రీతిలో ఆయన దేశాధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. 1981 వరకు ప్రెసిడెంట్‌గా కొనసాగారు. కాగా, 1946లో యూఎస్ నవల్ అకాడమీలో చేరిన జిమ్మీ కార్టర్, ఆ తర్వాత యూఎస్ నేవీ సబ్‌మెరైన్ సర్వీస్‌లో పని చేశారు. మిలిటరీ సేవలు ముగించుకున్న తర్వాత తన కుటుంబంతో కలిసి పల్లీల వ్యాపారాన్ని మొదలుపెట్టారు. అమెరికాలో పెరిగిపోతున్న జాత్యాహంకారాన్ని చూసి తట్టుకోలేక 1960ల్లో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1971లో తొలిసారిగా జార్జియా రాష్ట్రానికి గవర్నర్‌గా ఎన్నికయ్యారు. సరిగ్గా ఆరేండ్ల తర్వాత రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు గెరాల్డ్ ఫోర్డ్‌ను ఓడించి జిమ్మీ కార్టర్ అమెరికా ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు.



# మలేసియా ఆంధ్ర అసోసియేషన్ (MAA) ఆధ్వర్యంలో మలేషియాలో సంక్రాంతి సంబరాలు

తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ఇనుమడిరపజేల్టా విదేశాల్లోనూ మన పండుగలను చేసుకోవడం ముదావహమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మలేషియాలో మా అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన సంక్రాంతి సంబరాలకు గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 2019లో ప్రారంభించి మలేషియాలోని తెలుగు వారందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చిన అసోసియేషన్ భవిష్యత్తులో మరిన్ని గొప్ప కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మలేషియాలో తెలుగు వాళ్లందరూ కలిసి చేస్తున్న సంక్రాంతి సంబరాలకు తప్పకుండా హాజరవుతామని డాక్టర్ అమ–ర్‌కు చాలాకాలం క్రితం హామీ ఇచ్చామని, అయితే ఇదే సమయానికి విశాఖలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ టూర్‌లు ఆ తర్వాత ఖరారయ్యాయని పేర్కొన్నారు. తెలుగు వారిని నిరాశ పరచకూడదన్న ఉద్దేశంతో సీఎంవోకు సమాచారమిచ్చి సంక్రాంతి సంబరాల్లో పాల్గొడం జరిగిందన్నారు.

విదేశాల్లో ఉన్న వారు సైతం ఆశీర్వదించడం వల్లే ఎన్నికల్లో అత్యధిక సీట్లు, భారీ మెజారిటీలతో ఎన్నికై కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో విదేశాల నుంచి కూడా వేలాది మంది వచ్చి ఓటింగ్‌లో పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్రానికి తీవ్ర ఆర్థిక సమస్యలున్నప్పటికీ అభివృద్ధిని, సంక్షేమా న్ని సమన్వయం చేసుకుంటూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛంద కార్యక్రమా ల్లో పాల్గొంటూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగం కావాలని మలేషియాలో స్థిరపడిన ఆంధ్రులను ఆయన కోరారు. రాష్ట్రంలో ఉండే వారు కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా సంక్రాంతిని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, మలేషియా మా అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ అమర్ తదితరులు పాల్గొన్నారు.



# తానా మీద వచ్చిన ఊహాగానాలను నమ్మకండి - తానా బోర్డ్ ఛైర్మన్

తానా ఫౌండేషన్ మాజీ ట్రెజరర్ శ్రీకాంత్ పోలవరపు ఎవరినీ సంప్రదించకుండా చట్టవిరుద్ధంగా తానా ఫౌండేషన్ బ్యాంక్ అకౌంట్ నుంచి తన సొంత కంపెనీకి 3.65 మిలియన్ డాలర్ల నిధులు మళ్లించిన సంగతి ఇంతకుముందు తానా సభ్యులకు తెలియచేసాము. ఈవ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన తానా బోర్డు, తప్పు ఒప్పుకున్న శ్రీకాంత్ నుంచి మొత్తం నిధులు తిరిగి రాబట్టేందుకు చర్యలు తీసుకుంటోంది.

ఇందులో భాగంగా ఇప్పటి వరకు తానా బోర్డు విడతల వారీగా ఐదు లక్షల డాలర్లు శ్రీకాంత్ నుంచి రికవరీ చేసింది. మిగతావి కూడా రికవరీ చేసేలా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ FBI కి రిపోర్ట్ చేసి వారి సహాయ సకారాలతో ముందుకు కోనసాగుతుంది. అలాగే 2019 జనవరి 1 నుండి ఇప్పటి వరకు సంబంధించిన అదనపు సమాచారాన్ని FBI కోరింది.

ఏది ఏమైనా అన్ని సమస్యలను సమర్థవంతంగా మరియు పారదర్శకంగా పరిష్కరించేందుకు తానా సంస్థ పూర్తిగా కట్టుబడి ఉంది. ఇటీవల కొన్ని మీడియాలలో ప్రసారమవుతున్న వివిధ అసత్య, అసంపూర్ణ ఊహాగానాలను నమ్మొద్దని తెలియపరుస్తున్నాము. ఈ అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాము.

ఈ అంశం ప్రస్తుతం ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో దర్యాప్తు దశలో ఉండటం వలన పరిస్థితులను నిశితంగా గమనిస్తూ మరిన్ని వివరాలు ముందు ముందు తానా సభ్యులకు తెలియపరుస్తామని విన్నవించుకుంటున్నాము.

FBI సహకారంతో చట్టబద్ధంగా మరియు పారదర్శకంగా తానాసంస్థ పని చేస్తుంది. ఈసందర్భంగా తానా సభ్యులు మీడియా ఊహాగానాలను నమ్మకుండా సంయమనం పాటించాల్సిందిగా తానా బోర్డు ఛైర్మన్ డాక్టర్ నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి విజ్ఞప్తి చేస్తున్నారు.

# కొప్పాక లో రైతు కోసం తానా




రైతులకు వ్యవసాయ రంగంలో చేయూత నివ్వాలనే దిశలో భాగంగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) రైతు కోసం తానా అనే కార్యక్రమాన్ని కీ. శే శ్రీ డి.వి. చలపతి రావుగారి స్మారకార్థం వారి సతీమణి శ్రీమతి నారేసాలెపు సునీత గారి సహకారంతో 21 కొప్పాక లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గౌ" శాసన సభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు హాజరయ్యారు. పంట దిగుబడిని పెంచడానికి ప్రతిభావంతంగా పనిచేసే విధంగా 10 Power Sprayer లను మరియు 10 Tarpaulinsను కొప్పాక పెదకడిమి మరియు రామచంద్ర పురం గ్రామాలకు చెందిన పేద రైతులకు సేఎం శాసన సభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు మరియు గ్రామ పెద్దలు ప్రముఖుల చేతులమీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కొప్పాక గ్రామ సర్పంచ్ శ్రీ దీక్షితులు గారు పెదకడిమి సర్పంచ్ బలరామకృష్ణ చౌదరిగారు తానా సభ్యులు మేకా సతీష్ గారు MEO శ్రీ అరుణ్ గారు HM శ్రీమతి శైలజ గారు ఫ్లఠశాల ఉపాధ్యాయులు గ్రామపెద్దలు పాల్గొన్నారు. సుధీర్ నారెపలుపు మరియు సతీష్ మెకా అధ్వర్యంలొ జరిగిన కార్యక్రమానికి సహకరించిన తానా కార్యదర్శి రాజా కసుకుర్తి గారికి, రైతుకొసం కమిటీ సభ్యులు రమణ అన్నె గారికి, జానయ్య కొట గారికి, అనిల్ యలమంచలి గారికి, వెంకట్ కొసరాజు గారికి, ప్రసాద్ కొల్లి గారికి, వీరలెనిన్ తాల్లురి గారికి, ప్రెమ కొమ్మరెడ్డీ గారికి, శ్రినివాస్ యలమంచి గారికి, సుధాకర్ బొడ్డూ గారికి గ్రామస్తులు అభినందనలు తెలియచెసినారు. గౌరవ శాసనసబ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు తానా కార్యవర్గాన్ని, తానా గ్రామాలలొ రైతులకి చెస్తున్న సెవలను ప్రసంచించారు.

# సామాజిక చైతన్య సాహిత్యంపై తానా సదస్సు

ఉత్తరఅమెరికా తెలుగుసంఘం (తానా) సాహిత్యవిభాగం తానా ప్రపంచసాహిత్యవేదిక ఆధ్వర్యంలో "నెల నెలా తెలుగు వెలుగు" పేరిట గత 5 సంవత్సరాలగా ప్రతి నెల ఆఖరి ఆదివారం నిర్వహిస్తున్న కార్యక్రమ పరంపరలో భాగంగా డిసెంబర్ 29న జరిగిన – 75వ అంతర్జాతీయ అంతర్జాల దృశ్యసమావేశం "సామాజిక చైతన్య సాహిత్యం దశ, దిశ" (అభ్యుదయ, దిగంబర, పైగంబర, విప్లవ సాహిత్యాలు) ఘనంగా జరిగింది. విశిష్టఅతిథులుగా అభ్యుదయ సాహిత్యం: డా. రాచపాళెం చంద్రశేఖరరెడ్డి– సుప్రసిద్ధ రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, అధ్యక్షులు: అరసం, వేల్పుల నారాయణ – ప్రముఖ రచయిత, అధ్యక్షులు: తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జాతీయ కార్యదర్శి: అఖిలభారత అరసంబీ దిగంబర సాహిత్యం: (దిగంబర కవులు) నిఖిలేశ్వర్ (శ్రీ కుంభం యాదవరెడ్డి) దిగంబర కవి, ప్రముఖ కథారచయిత, అనువాద రచయిత, విమర్శకులుబీ నగ్నముని (మానేపల్లి హృషీ కేశవరావు) %–% దిగంబర కవి, ప్రముఖ కవి, నాటకరచయిత, నాస్తికులుబీ పైగంబర సాహిత్యం: (పైగంబర కవులు) కిరణ్ బాబు (రావినూతల సుబ్బారావు) – పైగంబర కవి, రచయిత, సంపాదకులుబీ వోల్గా (డా. పోపూరి లలితకుమారి) పైగంబర కవి, ప్రముఖ రచయిత్రి, స్త్రీవాద ఉద్యమ ప్రతీక, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీతబీ రజాహుస్సేన్ – కవి, రచయిత, పాత్రికేయుడు, సాహిత్య విమర్శకుడుబీ విప్లవ సాహిత్యం: (విప్లవ రచయితల సంఘం – విరసం): అరసవిల్లి కృష్ణ, విప్లవ కవి. అధ్యక్షులు: విరసం.

సాహిత్యం కాలంతో పాటు ప్రవహించే ఓ వాహిక.. కాలగతిలో సామాజిక పరిణామాలకు అనుగుణంగా సాహిత్య ఉద్యమాలు రూపుదిద్దుకుంటాయి. వాటి ప్రభావం సామాజిక మార్పులకు దోహదపడుతుందని వక్తలు ఉద్ఘాటించారు. 'తానా ప్రపంచసాహిత్య వేదిక ఆధ్వర్యంలో "సామాజిక చైతన్యం, సాహిత్యం, దశ, దిశ" అనే అంశంపై ఆదివారం రాత్రి జరిగిన అంతర్జాల సాహిత్య చర్చాకార్యక్రమంలో తెలుగు సాహిత్యంలోని వివిధ సాహిత్య ఉద్యమాలపై సంపూర్ణ చర్చ జరిగింది. తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో సామాజిక చైతన్యావసరాన్ని వివరించారు. సమాజంలో ఎక్కువమంది నిశ్శబ్దంగా ఉండడంవల్ల అరాచకాలు పెరిగిపోతున్నాయన్నారు. జనం చైతన్యంతో ప్రతిఘటించినప్పుడే, అరాచకాలు అరికట్టబడతాయని చెప్పారు. జనాన్ని చైతన్యవంతం చేసే బాధ్యత కవులు, రచయితలపై వుందన్నారు. ఈ కార్యక్రమంలో అరసం, విరసం, దిగంబర, పైగంబర కవిత్వోద్యమాలపై కూలంకష చర్చజరిగింది. అరసం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు డా. రాచపాళెం చంద్రశేఖర రెడ్డి, తెలంగాణ అరసం జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ ప్రసంగించారు. అరసం ఆవిర్భావం, వికాసం గురించి డా. రాచపాళెం ప్రసంగించారు. అరసం అందరిదీ కాకున్నా, అత్యధికులకు సంబంధించిందని అన్నారు. పేద, బడుగు వర్గాల అభ్యున్నతికోసం అరసం ఆవిర్భవించిందన్నారు. వేల్పుల నారాయణ మాట్లాడుతూ అరసం ఆవశ్యకతను, ఆచరణను వివరించారు. దిగంబరకవిత్వ ఆవిర్భావ వికాసాలు, సిద్ధాంతాల గురించి నిఖిలేశ్వర్, నగ్నముని ప్రసంగించారు.

దిగంబర కవిత్వం చారిత్రక అవసరంగా ఆవిర్భవించిందని, సాహిత్యంలో ఓ దశాబ్ది నిశ్శబ్దాన్ని పటాపంచలు చేసిందన్నారు. దిగంబరులు ఆరుగురు ఆరు రుతువుల్లా సమాజాన్ని ప్రభావితం చేశారన్నారు. దిగంబరుల కవిత్వంలో అభివ్యక్తి, భాష గురించి వచ్చిన విమర్శల్ని ఆయన తిప్పి కొట్టారు. నాటి యువతలో జడత్వాన్ని వదిలించడానికి ఆ మాత్రం ట్రీట్మెంట్ తప్పలేదన్నారు. నన్నయ్యను నరేంద్రుడి బొందలోనే నిద్రపోనియ్యి..లేపకు.. పీక నులిమి గోతిలోకి లాగుతాడు.. ప్రబంధాంగనల తొడలు తాడి మొద్దులు తాకితే కాళ్ళు విరగ్గొట్టు.. కుచములు ఎవరూ ఎక్కని పర్వతాగ్రములు తలను ఢీకొని బద్దలు కొట్టు. భావకవుల నపుంసక హావభావాలకు సవాలుబీ అభ్యుదయ కవీ నల్ల మందు తిని నిద్రపోయావ్"!!




అంటూ తన స్వీయ కవిత చదివి వినిపించారు. నిఖిలేశ్వర్.. ఇందులో శృంగార మేంలేదని, నిద్రపోతున్న యువతను తట్టిలేపడానికి ఈ మోతాదులో వ్రాయాల్సి వచ్చిందన్నారు.

నిద్రపోతున్న తెలుగు సాహిత్యాన్ని మేల్కొలపటంలో దిగంబర కవిత్వం పాత్ర తక్కువేం కాదని నగ్నముని అన్నారు. దిగంబరకవిగా అరెస్ట్ అయి ప్రభుత్వోద్యోగాన్ని కూడా కోల్పోయనన్నారు. సిద్ధాంత ప్రాతిపదికనే జనచైతన్యం కోసం దిగంబరకవులు. కవిత్వం రాశారన్నారు. అభివ్యక్తిలో, భాషలో విమర్శలకు గురైనా దిగంబర కవిత్వం నాటి సమాజంలో సంచలనం కలిగించిందన్నారు. పైగంబర కవి ఓల్గా మాట్లాడుతూ.. నాటి సాహిత్య, సామాజిక పరిస్థితులకు మేల్కొల్పుగా పైగంబర కవిత్వం ఆవిర్భవించిందన్నారు. పైగంబర కవులు మానవతకు పెద్దపీటవేశారని చెప్పారు. మరో పైగంబరకవి కిరణ్ బాబు..పైగంబర కవిత్వ ఆవిర్భావ వికాసాలను వివరంగా తెలియజేశారు. "మేము పైగంబరులం మాది ఒక తపస్సు మా కవితా దీపికలు విడదీస్తవి గాఢ తమస్సు ప్రపంచం సమస్యల కీకారణ్యంలా వుంది ఎటుచూసినా ఘోర నిబిడ నిశీథి ఎటుపోయేందుకు దారి చూపదు".. 1970 నాటి సామాజిక పరిస్థితుల్ని చూసి, తట్టుకోలేక అయిదుగురు కవులు పైగంబరులుగా పేరుపెట్టుకొని కవిత్వం రాశారని కిరణ్ తెలిపారు. దేవిప్రియ, సుగమ్ బాబు, కమలాకర్, ఓల్గా తాను పంచపాండవుల్లా కవిత్వాయుధాలు పట్టి మానవత్వాన్ని తట్టి లేపేందుకు కలంపట్టామని చెప్పారు. విరసం తరపున అరసవిల్లికృష్ణ మాట్లాడారు. విరసం ఆవిర్భావ, వికాసాలను అరసవెల్లి వివరించారు. విరసం చారిత్రక అవసరంగా ఏర్పడిందన్నారు. సాహితీ విమర్శకులు ఎ.రజాహుస్సేన్ మాట్లాడుతూ పైగంబర కవిత్వంపై సాధికార విమర్శ పుస్తకం తేవడం తన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు తానా సాహిత్యవేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ శుభాకాంక్షలందజేశారు. అమెరికామ్రేడ్స్ గా పిలువబడే లెనిన్ వేముల, కిరణ్మయి గుంట (వేముల) అనంత్ మల్లవరపు బృందం సందర్భోచితం గా పాటలు గానం చేసి, కవితా పఠనం చేశారు. కార్యక్రమం ఆసక్తికరంగా తెలుగు సాహిత్యంలోని వివిధ ఉద్యమాల ఆవిర్భావం, వికాసం, వాటి అనుపానులగురించి చక్కటి చర్చ జరిగింది.




# తానా న్యూ ఇంగ్లండ్ చాప్టర్ ఆధ్వర్యంలో టాయ్ అండ్ గిఫ్ట్ డ్రైవ్ విజయవంతం

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) న్యూ ఇంగ్లండ్ చాప్టర్ టాయ్, గిఫ్ట్ డ్రైవ్‌ను జాగో వరల్డ్ ఛారిటీతో కలిసి విజయవంతంగా నిర్వహించింది. న్యూ ఇంగ్లండ్‌లోని అనాథ పిల్లలకు సంతోషం కలిగించేందుకు దాతలు ఇచ్చిన 1,500 డాలర్ల విలువైన బొమ్మలు, బహుమతులను సేకరించి పంపిణీ చేశారు. 3 నెలల నుండి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు దీనిని అందించారు. విజయ్ బెజవాడ, అరుణ్ చౌదరి మరియు గోపి నెక్కలపూడి నేతృత్వంలోని టీమ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. న్యూ ఇంగ్లండ్ రీజినల్ కోఆర్డినేటర్ మరియు అమెరికన్ స్కూల్ కమిటీ సభ్యుడు కృష్ణప్రసాద్ సోంపల్లి, బహుమతులను ప్యాకింగ్ చేయడంలో ఉదారంగా సహకారం అందించినందుకు, దాతలకు తానా నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ పిల్లల ముఖాల్లో చిరునవ్వులు చూడటం నిజంగా భగవంతుడి నుండి వచ్చిన వరం" అని కృష్ణ ప్రసాద్ సోంపల్లి ఈ సందర్భంగా పేర్కొన్నారు. "ఈ డ్రైవ్ పిల్లలకు సహాయపడటమే కాకుండా సద్భావనను ప్రేరేపించి సంతోషపరుస్తుంది. జాగో వరల్డ్ ఛారిటీ వంటి సంస్థలతో తానా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రశంసలను అందుకుంది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి తమ సమయాన్ని, కృషిని మరియు వనరులను అందించిన ప్రతి దాతకి నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# సంక్రాంతికి సందడి చేయనున్న భారీ హీరోల సినిమాలు

**టాలీవుడ్‌లో ఈ సంక్రాంతికి కూడా సినీ ప్రేక్షకులను అలరించేందుకు భారీ హీరోల చిత్రాలు రెడీఅయ్యాయి. సంక్రాంతి కానుకగా విడుదల అవుతున్న చిత్రాల్లో అందరి దృష్టి మూడు సినిమాలపైనే ఎక్కువగా ఉంది. రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్, బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్, వెంకటేశ్ నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాలకోసం అందరూ ఎదురు చూస్తున్నారు.**



## డాకు మహారాజ్

సంక్రాంతికి రాబోతున్న సినిమాల్లో డాకు మహారాజ్ మీద బాలయ్య ఫ్యాన్స్ లో సూపర్ ఎగ్జైట్మెంట్ మొదలైంది. ఈ సినిమా విషయంలో బాలయ్య ఫ్యాన్స్ సూపర్ హ్యాపీగా ఉన్నారు. బాలకృష్ణ మాస్ స్టామినాను డైరెక్టర్ బాబీ పర్ఫెక్ట్ గా ఈ చిత్రంలో చూపించనున్నారని అభిమానులు అనుకుంటున్నారు. డాకు మహారాజ్ ట్రైలర్ తోనే హిట్ వైబ్ వచ్చేసింది. సినిమాలో బాలకృష్ణ మాస్ మేనియా నందమూరి ఫ్యాన్స్ కు సూపర్ ట్రీట్ ఇచ్చేలా ఉంది. బాలయ్యతో సినిమా తీసే డైరెక్టర్ ఆయన్ను ఎంత మాస్ గా చూపిస్తే అంత సక్సెస్ అవుతారు. ఆల్రెడీ వరుస సూపర్ హిట్ సినిమాలతో సూపర్ ఫాం కొనసాగిస్తున్న బాలకృష్ణ ఈసారి డాకు మహారాజ్ తో డబుల్ ట్రీట్ ఇచ్చేలా ఉన్నాడు. బాలకృష్ణ మార్క్ మాస్ మూవీగా డాకు మహారాజ్ ని డిఫరెంట్ గా ప్లాన్ చేశాడు డైరెక్టర్ బాబీ.

బాలకృష్ణ తో సినిమా అంటే ఆయన్ను ఎంత వాడుకుంటే అంత రిజల్ట్ అన్నట్టుగా ఉంటుంది. చాలా తక్కువమంది ఈ విషయాన్ని పసిగట్టేస్తారు. బాలయ్య లోని మాస్ యాంగిల్ ని పర్ఫెక్ట్ గా గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లేతో ఎగ్జిక్యూట్ చేస్తే రికార్డులు బద్దలు అవుతాయి. రైటర్ గా కథ మీద పట్టు సాధించిన బాబీ పవర్ తో డైరెక్టర్ గా మారిన దగ్గర నుంచి క్రేజీ సినిమాలతో వస్తున్నాడు. ఇప్పుడు బాలయ్యతో డాకు మహారాజ్ అంటూ అదరగొట్టబోతున్నారు. బాబీ కూడా తాను రాసుకున్న కథను ఆడియన్స్ కి ఎంగేజ్ చేయడంలో పర్ఫెక్ట్ ప్లానింగ్ తో వస్తాడు. డాకు మహారాజ్ విషయంలో కూడా అది రిపీట్ చేస్తాడని అనిపిస్తుంది.

డాకు మహారాజ్ ప్రమోషన్స్ తోనే సినిమా లెక్క ఏంటన్నది తెలిసేలా చేశాడు. డాకు మహారాజ్ సినిమాలో శ్రద్ధ శ్రీనాథ్, ఊర్వశి రౌతెల, ప్రగ్యా జైశ్వాల్ కథానాయికలుగా నటించారు. థమన్ మ్యూజిక్ అందించిన ఈ సినిమా రికార్డులను తిరగరాస్తుందని నందమూరి ఫ్యాన్స్ ఫిక్స్ అయ్యారు. బాలయ్య మార్క్ మాస్ ప్రాజెక్ట్ గా వస్తున్న డాకు మహారాజ్ మూవీ సంక్రాంతికి ఫ్యాన్స్ కి అసలైన మాస్ ఫీస్ట్ అందించాలని చూస్తుంది.



మరోవైపు ఈ మూవీ ప్రమోషన్ యాక్టివిటీస్ ప్రస్తుతం నడుస్తున్నాయి. తాజాగా యూఎస్ లో డల్లాస్ వేదికగా 'డాకు మహారాజ్' ప్రీరిలీజ్ నిర్వహించారు. గ్రాండ్ గా జరిగిన ఈ ఈవెంట్ లో బాలయ్యతో పాటు ఇతర క్యాస్టింగ్ అండ్ క్రూ అందరూ పాల్గొన్నారు. భారీ సంఖ్యలో నందమూరి అభిమానులు, తెలుగు సినీప్రియులు హాజరయ్యారు. కలర్ ఫుల్ నైట్ లో జరిగిన ఈ ఈవెంట్ లో బాలయ్య సినిమా గురించి ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే నందమూరి అభిమానులు ఈ మూవీ కోసం ఎదురుచూస్తున్నారు. ఇక ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ లోనే 'డాకు మహారాజ్' ట్రైలర్ ని గ్రాండ్ గా రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ కి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. బాలకృష్ణ ఈ చిత్రంలో ద్యూయల్ రోల్ చేసినట్లు ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతోంది. రెండు టైం లైన్స్ లలో ఈ మూవీ కథ నడుస్తున్నట్లు ఉంది. 'డాకు మహారాజ్' కథ ఒకటి, అలాగే మరో బాలకృష్ణ స్టోరీస్ ని సిమిలారిటీగా నడిపిస్తూ కథని పవర్ ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్ తో తెరపై ఆవిష్కరించారు. 'యానిమల్' తర్వాత బాబీ డియోల్ కి ఈ చిత్రంలో పవర్ ఫుల్ దొరికినట్లు ఉంది. ఇదిలా ఉంటే శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్, ఊర్వశీ రౌతేలా ఈ చిత్రంలో హీరోయిన్స్ గా నటించారు. బాబీ డియోల్ తో పాటు మరికొంత మంది స్టార్ యాక్టర్స్ విలన్స్ గా కనిపిస్తున్నారు. బాలయ్య నుంచి ఆడియన్స్ మాస్ యాక్షన్ ఎలిమెంట్స్, అదిరిపోయే పవర్ ఫుల్ డైలాగ్స్ కోరుకుంటారు. ఈ చిత్రంలో అలాంటి యాక్షన్ సీక్వెన్స్ చాలా ఉన్నాయి. ఇక 'డాకు మహారాజ్' నందమూరి అభిమానులకి పొంగల్ ఫీస్ట్ అందించడం గ్యారెంటీ అనుకుంటున్నారు. హ్యాట్రిక్ హిట్స్ తర్వాత బాలకృష్ణ నుంచి వస్తోన్న సినిమా కావడంతో దీనిపై బిజినెస్ కూడా భారీగానే జరిగింది. మరి ఈ సినిమాతో బాలయ్య ఎలాంటి సక్సెస్ అందుకుంటాడనేది చూడాలి.

## 'సంక్రాంతికి వస్తున్నాం'

వెంకటేష్ నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' పూర్తి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మూవీగా ఆడియెన్స్‌ను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్‌కు సాలిడ్ రెస్పాన్స్ లభించింది. అయితే, ఇప్పుడు ఈ సినిమాపై అంచనాలను మరింత పెంచేందుకు చిత్ర యూనిట్ ట్రైలర్‌ను రిలీజ్ చేసేందుకు రెడీ అయ్యింది. 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీ ట్రైలర్ రిలీజైంది. ఈ సినిమాలో ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమాను దిల్ రాజు, శిరీష్ ప్రొడ్యూస్ చేశారు. ఓ కుటుంబ కథలో క్రైమ్ కోణాన్ని ఆవిష్కరిస్తూ 'సంక్రాంతికి వస్తున్నాం' తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. అటు భార్య, ఇటు మాజీ ప్రేయసి మధ్యలో నలిగిపోయే ఓ పోలీసు అధికారిగా వెంకీ కనిపించనున్నారు. జనవరి 14న ఇది విడుదలవుతుంది. ఈ కాంబినేషన్ లో గతంలో ఎఫ్ 2, ఎఫ్3 చిత్రాలు రావటంతో ఈ సినిమాపై ఓ రేంజిలో ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి.

మరోవైపు ఈ సంక్రాంతి సినిమాలన్నింటికీ కూడా టికెట్ రేట్ల పెంపుకు ఏపీ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఇప్పటికే సినిమా టికెట్ రేట్ల పెంపు ఉండబోదని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఏపీలో ఈ చిత్రాల టికెట్ రేట్లు భారీగా పెరగనున్నాయి. గేమ్ ఛేంజర్ చిత్రానికి సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.135, మల్టీప్లెక్స్‌లలో రూ.175 మేర టికెట్ రేట్లు పెంచుకునేందుకు అనుమతి లభించింది. ఇక ఈ చిత్రానికి సంబంధించి బెనిఫిట్ షో టికెట్ రేట్లు రూ.600కు పెంచుకునే విధంగా ఉండబోతుంది.



# గేమ్ ఛేంజర్

గ్లోబల్ స్టార్ రాం చరణ్, కియరా అద్వాని జంటగా స్టార్ డైరెక్టర్ శంకర్ డైరెక్షన్ లో వస్తున్న సినిమా గేమ్ ఛేంజర్. ఈ సినిమాను దిల్ రాజు భారీ బడ్జెట్ తో నిర్మించారు. ఈ సినిమాను 2025 సంక్రాంతి కానుకగా జనవరి 10న రిలీజ్ చేస్తున్నారు. థమన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమా నుంచి రిలీజైన సాంగ్స్ ఇప్పటికే మూవీపై భారీ క్రేజ్ తెచ్చాయి. ఇక ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ డల్లాస్ లో జరిగింది. మెగా ఫ్యాన్స్ హంగామా తో ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఈ ఈవెంట్ లో దిల్ రాజు స్పీచ్ మెగా ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేసింది. ఆయన ఎనర్జీ స్పీచ్ ఫ్యాన్స్ ని ఖుషి చేసింది. చిరంజీవి సినిమాలు చూస్తూ ఎంజాయ్ చేశాం కానీ పవన్ కళ్యాణ్ గారి సినిమాలు డిస్ట్రిబ్యూట్ చేస్తూ ఎంజాయ్ చేశా.. ఇప్పుడు చరణ్ తో సినిమాలు నిర్మిస్తూ ఎంజాయ్ చేస్తున్నా అని అన్నారు దిల్ రాజు. ఎవడు చేశాం మళ్లీ 11 ఏళ్లకు గేం ఛేంజర్ వస్తుందని అన్నారు. మెగా ఫ్యామిలీతో తన బాండింగ్ కొనసాగుతుందని అన్నారు దిల్ రాజు. శంకర్ గారి సినిమాలు డిస్ట్రిబ్యూట్ చేశా.. ఆయన నిర్మించిన సినిమా తెలుగు రిలీజ్ చేశా.. ఆయన తో కలిసి సినిమా చూసి చాలా సంతోషపడ్డానని అన్నారు. శంకర్ గారితో భారీ బడ్జెట్ సినిమా చేయాలని అనుకున్నా.. గేమ్ ఛేంజర్ తో అది కుదిరింది. ఈ సినిమాలో తెలుగు రెండు రాష్ట్రాల్లో ఈమధ్య జరిగిన కొన్ని విషయాలు ఉంటాయని అన్నారు. ముఖ్యంగా పొలిటికల్ బ్యాక్ డ్రాప్ లో ఈ సినిమా ఈమధ్య జరుగుతున్న విషయాలను ప్రతిభింభిస్తాయని అన్నారు దిల్ రాజు. సంక్రాంతికి వస్తున్నాం.. కొడుతున్నాం.. కొడుతున్నాం.. గట్టిగా కొడుతున్నామని అన్నారు. తర్వాత శంకర్ డైరెక్షన్ లో చరణ్ సినిమా చేయడం విశేషమని.. ఈ సినిమా తప్పకుండా అందరి అంచనాలకు తగినట్టు ఉంటుందని అన్నారు. మీ ఎనర్జీని ఇలానే ఉంచుకుని సంక్రాంతికి సినిమా రిలీజ్ రోజు చూపించండని అన్నారు దిల్ రాజు. శంకర్ గారు సాంగ్స్ లో కూడా ఆయన మార్క్ చూపించారని అన్నారు. ఇక ఆయన విజయ్ వారిసు టైం లో చెప్పిన ఫైట్స్ వెనుమా.. ఫైట్స్ ఇరుక్కు.. సాంగ్స్ వెనుమా సాంగ్స్ ఇరుక్కు.. అంటూ అదే డైలాగ్ రిపీట్ చేసి ఫ్యాన్స్ లో హుశారు నింపారు.

'కడుపు నిండా 100 ముద్దలు తినే ఏనుగు... ఒక్క ముద్ద వదిలిపెడితే దానికొచ్చిన నష్టం ఏమీ లేదు' అంటున్నారు రామ్‌చరణ్. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిన 'గేమ్ ఛేంజర్' చిత్రంలో ఉన్న డైలాగ్ ఇది. కియారా అద్వాణీ కథానాయిక. దిల్‌రాజు నిర్మాత. ఈ సంక్రాంతికి ప్రేక్షకులను పలకరించే మొదటి చిత్రం ఇదే. రామ్‌చరణ్ ఇందులో మూడు విభిన్నమైన గెటప్పుల్లో కనిపించనున్నారు. తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేశారు. అవినీతి రాజకీయ నాయకుడికీ, ఓ కలెక్టర్‌కు మధ్య జరిగే యుద్ధమే ఈ చిత్ర కథ అని ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. అయితే, శంకర్ సినిమాల్లో ఉండే బలమైన ఫ్లాష్‌బ్యాక్ ఇందులోనూ కనిపించనుంది. అదేంటనేది తెరపైనే చూడాలి. భారీ తారాగణం, రూ.400 కోట్ల బడ్జెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు. తమన్ సంగీతం అందించిన ఇందులోని పాటలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఇది జనవరి 10న ప్రేక్షకుల ముందుకురానుంది.






# ఏఎస్‌బీఎల్ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్



**AJITESH KORUPOLU**
Founder and CEO, ASBL

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ప్రముఖ సంస్థగా పేరు పొందిన ఏఎస్‌బీఎల్ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో పేరుపొందిన రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటిగా ఉంది. హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ఒకటిగా నిలిచింది. ఇక్కడ రియల్ ఎస్టేట్ రంగానికి ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ఏఎస్‌బీఎల్ ఆధునిక నగర జీవనశైలి అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులను నిర్మిస్తోంది. అధిక-నాణ్యత నివాస ప్రాజెక్టులను అందించడంపై దృష్టి సారించిన వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ రియల్ ఎస్టేట్



సంస్థ. నిర్మాణ సాంకేతికత మరియు కస్టమర్-సెంట్రిసిటీకి అంకితభావంతో కనిపిస్తుంది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో బలమైన ఉనికిని ఏర్పాటు చేసింది. ఏఎస్‌బీఎల్‌కి ఇప్పటికే రెసిడెన్షియల్ డెవలమెంట్ ఇతర ప్రాజెక్టుల నిర్మాణాల్లో ప్రత్యేకతను చూపించి ఎంతోమంది కస్టమర్లను సంపాదించుకుంది. కీలక ప్రదేశాలలో 8 మిలియన్ చదరపు అడుగులకు పైగా నివాస ప్రాజెక్టులను ప్రణాళిక చేసిన ఏఎస్‌బీఎల్, ఏఎస్‌బీఎల్ లేక్‌సైడ్, ఏఎస్‌బీఎల్ ల్యాండ్‌మార్క్, ఏఎస్‌బీఎల్ స్పైర్, ఏఎస్‌బీఎల్ స్పెక్ట్రా, ఏఎస్‌బీఎల్ స్ప్రింగ్స్ మరియు ఏఎస్‌బీఎల్ లాఫ్ట్ వంటి ప్రాజెక్టులతో కస్టమర్లకు దగ్గరైంది.

హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో ల్యాండ్‌మార్క్ ప్రాజెక్టను ఏఎస్‌బీఎల్ లాంచ్ చేసింది. నగరంలో వేగంగా ఎదుగుతున్న రియల్ ఎస్టేట్ డెవలపర్స్ సంస్థల్లో ఒకటైన ఏఎస్‌బీఎల్ ప్రారంభించిన ల్యాండ్‌మార్క్ ప్రాజెక్టుకు కొనుగోలు దారుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ ప్రాజెక్టు మొత్తం 6 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఈ ప్రాజెక్టు లాంచ్ చేసిన మొదటి రోజునే 500 కోట్ల బిజినెస్ జరగడంపై ఏఎస్‌బీఎల్ వ్యవస్థాపకులు, సీఈవో అజితేష్ కొరుపోలు సంతోషం వ్యక్తం చేశారు. 'సాధారణంగా ఉండే ఇళ్లు కాకుండా ఏఎస్‌బీఎల్ స్పెషాల్టీగా ఉండేలా స్టైల్, కంఫర్ట్, మోడర్నైజేషన్‌కు పెద్దపీట వేసి మేం ఈ నిర్మాణాలు చేస్తున్నాం. అర్బన్ కుటుంబాలకు అవసరమయ్యే అన్నీ వసతులు మా ప్రాజెక్టులో ఉంటాయి' అని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టులను తీసుకు వచ్చేందుకు ఏఎస్‌బీఎల్ కృషి చేస్తోంది. "సాధారణానికి మించిన లివింగ్ స్పేసెస్‌ని రూపొందించాలన్న విజన్ మాకు ఉంది. నగరాల్లోని కుటుంబాల అవసరాలను తీర్చే విధంగా ఏఎస్‌బీఎల్ ల్యాండ్‌మార్క్‌ని నిర్మిస్తాము. హై- క్వాలిటీ ఇళ్లను డెలివరీ చేయడానికి మేము కట్టుబడి ఉన్నట్టు చెప్పడానికి ఈ ప్రాజెక్ట్? నిదర్శనం. ప్రజలు మా మీద ఉంచిన నమ్మకానికి గర్వంగా ఉంది," ని అజితేష్? అన్నారు.

### ల్యాండ్ మార్క్ ప్రాజెక్టు విశేషాలు

కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద తలపెట్టిన ఈ ఏఎస్‌బీఎల్ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌ని 6.6 ఎకరాల్లో నిర్మించడం జరుగుతుంది.



3, 3.5, 4 బీహెచ్‌కే అపార్ట్‌మెంట్స్‌ఇందులో ఉంటాయి. స్టైల్, కంఫర్ట్, అధునాతన సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని నిర్మాణం జరుగుతుందని సంస్థ వెల్లడించింది. జీ4 క్లబ్‌హౌస్, కో-వర్కింగ్‌స్పేస్, బాంక్వేట్‌హాల్, సూపర్‌మార్కెట్ సహా ఈ ఏఎస్‌బీఎల్ ల్యాండ్‌మార్క్‌లో 52వేల స్క్వేర్ ఫీట్ ఇండోర్ ఎమినిటీస్ ఉంటాయి. పంచతంత్రం థీమ్‌తో పిల్లల ఆట స్థలం వంటివి ఈ ప్రాజెక్ట్ ప్రత్యేక ఆకర్షణ! కూకట్‌పల్లి ఏఎస్‌బీఎల్ ల్యాండ్‌మార్క్‌ని ప్రైమ్ లొకేషన్‌లో కడుతుంటడం విశేషం. రీటైల్ హబ్స్, స్కూల్స్, హాస్పిటల్స్, ఐటీ సెంటర్స్‌తో పాటు అనేక వాటికి ఈజీ యాక్సెస్ లభిస్తుంది. ఈ ప్రాజెక్ట్‌కి పక్కనే రానున్న రోజుల్లో లేక్‌షోర్ మాల్ కూడా వస్తోంది. దీనితో రెసిడెంట్స్? అనుభవం మరింత పెరుగుతుంది. బాలా నగర్ మెట్రో స్టేషన్ కూడా కేవలం 10 నిమిషాల దూరంలో ఉండటంతో ట్రాన్స్‌పోర్ట్ కూడా సులువుగా ఉంటుంది. హైదరాబాద్ లో ఎక్కువ మంది కోరుకునే చిరునామాల్లో ఒకటిగా ఈ ప్రాజెక్టు మారడంతో.. అమ్మకాలు భారీగా జరిగాయి. 6.6 ఎకరా స్థలంలో విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్టులో 3, 3.5, 4 బీహెచ్ కే అపార్ట్ మెంట్లు అందుబాటు లోకి వస్తాయి. అలాగే 52వేల చదరపు అడుగుల్లో విలాస వంతమైన జీ ప్లస్ 4 అంతస్తుల్లో క్లబ్ హౌస్ నిర్మిస్తున్నారు.

ఇందులో విందు వినోదాలకు సంబంధించిన పలు సౌకర్యాలతోపాటు కో వర్కింగ్ స్పేస్ లు, బాంకెట్ హాల్, సూపర్ మార్కెట్ వంటివి ఏర్పాటు చేస్తున్నారు. పిల్లల ఆట స్థలం, ఫిజియోథెరపీ రూమ్ వంటి సౌకర్యాలతో అన్ని రకాల వయసుల వారికీ ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతున్నారు. ఏఎస్ బీఎల్ ల్యాండ్ మార్క్ ప్రాజెక్టు లొకేషన్ పరంగా కీలకమైన ప్రదేశంలో ఉంది. ఇక్కడ నుంచి కీలమైన రిటైల్ హబ్ లు , పాఠశాలలు, ఆస్పత్రులు, ఐటీ కేంద్రాలకు సులభంగా వెళ్లొచ్చు. నాణ్యతో రాజీపడకుండా సౌకర్యాన్ని కోరుకునే కుటుంబాలకు ఇది చక్కని ఎంపిక. బాలానగర్ మెట్రో స్టేషన్ కేవలం 100 మీటర్ల దూరంలోనే ఉంది. సాధారణానికి మించి జీవించాలని కోరుకునేవారిని దృష్టిలో పెట్టుకునే తాము ముందుకు సాగుతున్నామని ఏఎస్ బీఎల్ వ్యవస్థాపకుడు, సీఈఓ అజితేష్ కోరుపోలు తెలిపారు. 'ల్యాండ్ మార్క్ ప్రాజెక్టును పట్టణ కుటుంబాల విభిన్న అవసరాలను తీర్చేలా రూపొందించాం.

**ASBL Landmark Kukatpally ప్రాజెక్ట్ పూర్తి వివరాలకు visit :https://asbl.in/landmark/**

# ONLY 2 MINUTES FROM BALANAGAR METRO STATION


ASBL LANDMARK
The Great Upgrade

Stay ahead of the traffic with effortless connectivity across the city

₹ 2.1 Cr ONWARDS

## Nearby Hospitals

- Landmark Hospital
- Aster Prime Hospital
- Rainbow Children's Hospital
- Yashoda Hospital
- KIMS Hospital
- and many more




5+ Schools

8+ IT Parks

11+

# DIFFERENT ZONES FOR DIFFERENT NEEDS

52000 sq. ft. of indoor amenities
& even more outdoors

ASBL
LANDMARK
The Great Upgrade

## Sports Zone

For the fitness enthusiast in you, we offer multiple fitness studios, including yoga, Zumba, calisthenics, and more.





## Tranquil Zone

Discover peace and serenity at our temple, which is accompanied by a cultural worksho space to celebrate traditional art forms.



## Kids Zone

Where they grow as they play with a Panchatantra-themed play area that's fully padded for extra safety & more features



## Practical Luxury Zone

Convenience at your doorstep, featuring a co-working space, a clinic with physiotherapy, a laundry room, and more.

Scan this QR to enjoy
**the great upgrade!**

080 452 48944
asbl.in/landmark

TG RERA: P02200008770

